మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 177 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.



ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

విలేఖరులు కావలెను
ప్రజా మంటలు జాతీయ దినపత్రికలో నిర్భయంగా
వార్తలు, విశ్లేషణలు రాయగల యువకులు విలేఖరులు
చిత్తశుద్ధితో పనిచేయగల వారు,
మీ పూర్వ అనుభవంతో సంప్రదించండి.
వివరాలకు కింది ఫోన్ నం లను సంప్రదించండి.
9989326427, 8103194733.

# సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన

● రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులే ప్రధాన ఎజెండా ● అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని నిర్ణయం ● పదిరోజుల పాటు కొనసాగునున్న కార్యక్రమం ● సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి ● స్వచ్ఛంద సంస్థలు,మీడియా సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించాలి ● అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి ● ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలి ● ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రమంతటా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు జారీ చేసేందుకు ఈసారి ప్రజాపాలన కార్యక్రమం చేపడుతామని చెప్పారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబొరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..

## గోశామహల్‌కు ఉస్మానియా తరలింపు

- గోశామహల్ సిటీ పోలీస్ అకాడమికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలి
- స్పీడ్‌పై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఉస్మానియా హాస్పిటల్ ను గోశామహల్ కు తరలించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆయన మంగళవారం 'స్పీడ్'పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఆర్కిటెక్ట్స్ తో డిజైన్ లను రూపొందించాలని, వచ్చే యాభై ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి నిర్మాణం ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్ లు ఉండేలా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు ఉండాలని ఆదేశించారు. గోశామహల్ సిటీ పోలీస్ అకాడమికి ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని ఆదేశించారు.

## కూల్చిన నిర్మాణాలన్నింటికీ
# నోటీసులు ఇచ్చాం

- చెరువులు ఆక్రమించి భవనాలు కట్టినప్పుడే ఉండాలి
- ఓవైసీ,మల్లారెడ్డి అన్నది కాదు ఇక్కడ..
- విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నాం
- వారికి తగినంత సమయం ఇస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్
- హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు



హైదరాబాద్, (ప్రజా మంటలు): రాజకీయ చదరంగంలో హైడ్రా పావుగా మారదలుచు కోలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్

మిగతా 2లో..

## పొలిట్రిక్స్

ఇప్పటిదాక ఒక లెక్క
ఇకనుండి ఒక లెక్క
రూలంటే రూలేనట
అందరికీ రూలు పక్కా!

హైడ్రాతో ఆగమాగం
పెద్దలంత గగ్గోలు,
పేదలేమో బెంబేలు
ఖజానాకు ఆస్తులు!

- న్యాలకంటి నారాయణ
9346200066

# ఎట్టకేలకు కవితకు బెయిల్

- విచారణ పూర్తైనందున జైల్లో ఉండాల్సిన పనిలేదన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున

మిగతా 2లో..




ఎట్టకేలకు బెయిలు
'బతుకమ్మ'కు మేలు,
లిక్కరు 'కేసు'కు రెక్కలు
'గులాబి'లో ఉషస్సులు !

తలిస్తే కానిదేమి ?
'ప్రజాస్వామ్య సమరంలో,
రాజకీయ దిగ్గజాల
రణతంత్రపుటెత్తులలో !

-న్యాలకంటి నారాయణ
9346200066

## ప్రజా నాడి




## హుస్సేన్‌సాగర్ విషయంలో సుప్రీం ఆదేశాలు అమలు చేస్తాం

- అందుకు ప్రజలు సహకరించాలి: మంత్రి శ్రీధర్‌బాబు
- మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని పిలుపు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
గణేష్ ఉత్సవాల నిర్వహణ విషయంలో అందరి సహకారంతో ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అన్నిశాఖల అధికారులతో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు."నిమజ్జనం చాలా ముఖ్యమైంది. కుల మతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆదేశించాం. భక్తులకు, మండపం నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి విగ్రహాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అందరికీ వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. హుస్సేన్ సాగర్ విషయంలో సుప్రీంకోర్టు చేసిన

మిగతా 2లో..

## ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల్లో స్థానికత జీవోపై హైకోర్టులో విచారణ

హైదరాబాద్, (ప్రజా మంటలు):
ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సు ప్రవేశాల్లో స్థానికత జీవోకు సంబంధించి హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వైద్య ఆరోగ్యశాఖ జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ పలువురు విద్యార్థులు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాదె, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. నీట్ ప్రవేశ పరీక్ష రాసే సమయానికి విద్యార్థి వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికుడిగా పరిగణించాలంటూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమంటూ పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదరించారు.అహ్మదాబాద్ మహానగర పరిధిలోనూ ఇలాంటి జీవోనే విడుదల చేయడంతో అక్కడి హైకోర్టు కొట్టివేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది మయూర్‌రెడ్డి ధర్మాసనానికి తెలిపారు. నీట్‌లో ర్యాంకు సాధించాలనే ఉద్దేశంతో మంచి కళాశాలలో చదువుకోవడానికి విద్యార్థులకు ఇతర రాష్ట్రాలకు వెళ్లొచ్చని, తల్లిదండ్రులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళితే పిల్లలు కూడా వాళ్లతోపాటు వెళ్లాల్సి వస్తోందని కోర్టుకు తెలిపారు. ఓ విద్యార్థి ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు ఇక్కడే చదివాడని, తండ్రికి మహారాష్ట్ర బదిలీ కావడంతో అక్కడ పదో తరగతి మాత్రమే చదివాడని, తిరిగి ఇంటర్మీడియట్ ఇక్కడే చదివినా ప్రభుత్వ నిబంధనల దృష్ట్యా ఎంబీబీఎస్ సీటుకు నాన్ లోకల్ కింద పరిగణిస్తున్నారని కోర్టుకు తెలిపారు. తెలంగాణలో పుట్టి పెరిగి ఇక్కడే పదో తరగతి వరకు చదివి, ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన నాన్ లోకల్ కింద పరిగణనించడం నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తదుపరి విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది.

మొదటి పేజీ తరువాయి

# సెప్టెంబరు 17 నుంచి ప్రజాపాలన

ఆరోగ్యంతో చెలగాటమాడితే సస్పెండ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాదులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు.

### కూల్చిన నిర్మాణాలన్నింటికీ

# నోటీసులు ఇచ్చాం

స్పష్టం చేశారు. "ఒవైసీ, మల్లారెడ్డి అనేది చూడం. విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచిస్తాం. చెరువులను ఆక్రమించి కళాశాల భవనాలు కట్టడం వాళ్ల పొరపాటు అయి ఉండొచ్చు. ఎఫ్‌టీఎల్ అనేది ముఖ్యమైన అంశమే, దానికంటే విద్యార్థుల భవిష్యత్తు ముఖ్యం. ఒవైసీ, మల్లారెడ్డి లాంటి వ్యక్తుల కళాశాలలకు సమయం ఇస్తాం. పార్టీలకు అతీతంగా మా చర్యలు ఉంటాయి. ధర్మసత్రమైనా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే కూల్చేస్తాం. హైడ్రా నోటీసులు ఇవ్వదు.. కూల్చడమే" అని రంగనాథ్ స్పష్టం చేశారు. నగరంలోని పలు చెరువులు, పార్కుల ఆక్రమణలపై మంగళవారం పలువురు భాజపా కార్పొరేటర్లు హైడ్రా కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు**

హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లతో మాట్లాడిన రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వదని, కూల్చడమే తెలుసునని అన్నారు. పార్టీలకు అతీతంగా హైడ్రా చర్యలుంటాయని కార్పొరేటర్లకు వివరించారు.

## హుస్సేన్‌సాగర్ విషయంలో సుప్రీం ఆదేశాలు అమలు చేస్తాం

ఆదేశాల అమలుకు ప్రజలందరి సహకారం అవసరం" అని శ్రీధర్‌బాబు అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌరవాన్ని పెంచే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన ఉత్సవాలను ప్రజల సహకారంతో ఏ విధంగా పూర్తి చేసుకున్నామో, అదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, మెట్రో సౌకర్యాలు మరింత పెంచుతామని, నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నామని వివరించారు.

## భారాస, కాంగ్రెస్ కుమ్మక్కు వల్లే కవితకు బెయిల్



హైదరాబాద్, (ప్రజా మంటలు): కవితకు బెయిల్ మంజూరవడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారాస ఎమ్మెల్సీకి బెయిల్ లభించినందుకు కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ న్యాయవాదులకు అభినందనలు. మీ అలుపెరగని ప్రయత్నాలు చివరకు ఫలించాయి. ఈ బెయిల్ భారాస, కాంగ్రెస్ రెండింటికీ విజయం. భారాస లీడర్ బెయిల్‌పై బయటకు రాబోతున్నారు. కాంగ్రెస్ వ్యక్తి రాజ్యసభకు ఎంపికయ్యారు. బెయిల్ కోసం మొదట వాదించిన వ్యక్తి పోటీ చేస్తే.. ఆ అభ్యర్థికి (అభిషేక్ మను సింఘ్వీని ఉద్దేశిస్తూ) మద్దతు ఇచ్చి కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారు" అని బండి సంజయ్ విమర్శలు గుప్పించారు.

## కాళేశ్వరం అవినీతిపై విచారణలో పొంతనలేని సమాధానాలు

### - ఇంజినీర్లపై కమిషన్ ఆగ్రహం

హైదరాబాద్, (ప్రజా మంటలు): కాళేశ్వరం లిఫ్టుల్లో అవినీతి, అక్రమాలు, నాణ్యతా లోపాలపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు జస్టిస్ పీసీ చంద్రఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగు బాటుకు కారణం రాఫ్ట్ కింద పలు సమస్యల వల్ల జరిగింది అన్నట్లు మిషన్ ముందు ఇంజనీర్లు చెప్పారు. సికెండ్ ్ ÷ల్స్, అలాట్మెంట్ డివియేషన్ వల్ల సమస్య వచ్చింది అన్నట్లు ఇంజనీర్ సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డిజైన్ల అప్రూవల్ తర్వాత అన్నారం గ్యారేజీ మోడిఫికేషన్ జరిగిందని కమిషన్ ముందు ఇంజనీర్ ఒప్పుకున్నారు. అయితే రామగుండం ఈసీ లేఖపై మాత్రం కమిషన్ ముందు ఇంజనీర్ దయాకర్ రెడ్డి స్పష్టత లేని సమాధానం చెప్పినట్లు తెలుస్తోంది. హై పవర్ కమిటీలో సీడీఓ అధికారులు సభ్యులుగా ఉన్నారు అని ఇంజనీర్లు ఒప్పుకున్నారు. డిజైన్లు తయారు చేసే ముందు సైట్ విజిట్ ఖచ్చితంగా చేయన క్కర్లేదు అని కమిషన్ ముందు వారు చెప్పారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్‌కు అధికారులు చెప్పారు. అయితే మేడిగడ్డ లొకేషన్ మారలేదని తాజా మాజీ ఇంజనీర్లు.. కమిషన్ ముందు స్పష్టం చేశారు. సీడీఓ – ఎల్అండ్‌టీ వేరువేరుగా డిజైన్లు తయారుచేస్ి ్÷నైల్ అప్రూవల్‌కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు వెల్లడించారు. ఇలా పొంతనలేని సమాధానాలపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇంజనీర్లపై జస్టిస్ పీసీ చంద్ర ఘోష్ కమిషన్ సీరియస్ అయ్యింది. పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఇంజనీర్ల తీరును తప్పుబట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ చేస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఓపెన్ కోర్టులో భాగంగా మంగళవారం విచారణకు ఐదుగురు తాజా, మాజీ అఆక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హాజరయ్యారు. విచారణలో భాగంగా అప్రూవల్ పొందిన తర్వాత బ్యారేజీల డిజైన్లలో మార్పులు చేర్పులు ఏమైనా జరిగాయా అని కమిషన్ ప్రశ్నించింది. డిజైన్లు అప్రూవల్ చేసే ముందు ఆ తర్వాత అన్ని నిబంధనలు పాటించారా అని ప్రశ్నించారు పీసీ ఘోష్. హై పవర్ కమిటీ నిబంధనలు క్రైటీరియా ఫాలో అయ్యారా లేదా అని ఇంజనీర్లను ప్రశ్నించారు. డిజైన్స్ అప్రూవల్ అయిన తర్వాత లొకేషన్ లలో ఏమైనా మార్పులు చేర్పులు చేశారని ప్రశ్నించారు. అన్నారం సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ మారినట్లు కమిషన్ కు చెప్పారు అధికారులు. మేడిగడ్డ లొకేషన్ మారలేదని కమిషన్ ముందు స్పష్టం చేశారు తాజా మాజీ ఇంజనీర్లు. సిడిఓ – ఎల్ అండ్ టి వేరువేరుగా డిజైన్లు తయారుచేసి ఫైనల్ అప్రూవల్ కు అన్ని ఒకే దగ్గర చేసినట్లు తెలిపారు. మూడు బ్యారేజీలకు సంబంధించి డిజైన్లలో ఎలాంటి సమస్య లేదని నిబంధనల ప్రకారమే డిజైన్లు ఉన్నాయని ఇంజనీర్లు తెలిపారు. అయితే కమిషన్ అడిగే ప్రశ్నలకే ఎదురు ప్రశ్నలు వేయడంతో పాటు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు ఇచ్చారు అఆక్ష మాజీ ఇంజనీర్లు. దీంతో కమిషన్ ఇంజనీర్లపై ఆగ్రహం వ్యక్తం చేసింది. మధ్యాహ్నం వరకు ఇద్దరి ఇంజనీర్ల విచారణ ముగిసింది. కాసేపట్లో మరో ముగ్గురు ఇంజనీర్లను కమిషన్ విచారించనుంది. మరోవైపు మాజీ జల వనరుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వి ప్రకాష్ బీఆర్‌కే భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 37 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. రఘు, వేధిర్ శ్రీరామ్ సీడబ్ల్యూసీ అంశాలను వక్రీకరించారని తెలిపారు. తాను కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేశానన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం సాధ్యం కాదు అని వివరాలు ఇచ్చినట్లు తెలిపారు. తుమ్మడిహెట్టిపై కాగ్ ఆక్షేపాలను కమిషన్‌కు తెలియజేసినట్లు చెప్పారు. అఫిడవిట్ పరిశీలన తరువాత మళ్ళీ పిలుస్తామని కమిషన్ అన్నదన్నారు. నిజమైన దోషులకు శిక్ష పడాలి అనేదే తమ ఉద్దేశమని వి.ప్రకాష్ పేర్కొన్నారు.

# ఎట్టకేలకు కవితకు బెయిల్



రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు.

అప్పీల్ చేసుకున్న వ్యక్తి కస్టడీలో ఉండాల్సిన అసవరం లేదు

మద్యం కుంభకోణం కేసులో.. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరీ చేసిన క్రమంలో ఇరువర్గాలు గట్టిగానే వాదించాయి. . మనీల్యాండరింగ్ చట్టం (పీఎంఎల్ఏ)లోని సెక్షన్ 45 ప్రకారం .. బెయిల్‌కు కవిత అర్హురాలు అని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మంగళవారం తీర్పును ఇచ్చింది. లిక్కర్ కేసులో దర్యాప్తు ముగిసిందని, కానీ విచారణ ముగిసేందుకు చాలా సమయం పడుతుందని ధర్మాసనం పేర్కొన్నది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారని, అప్పీల్ చేసుకున్న వ్యక్తిని కస్టడీలో ఉంచాల్సిన అవసరం లేదని, ఎమ్మెల్సీ కవిత అయిదు నెలలుగా జైలులో ఉన్నారని, కానీ ఈ కేసు విచారణ సమీప భవిష్యత్తులో పూర్తి అయ్యేటట్లు కనిపించడంలేదని, అనేక కేసుల్లో తీర్పు ఇచ్చిన తరహాలో.. విచారణ సమయంలో కస్టడీలో ఉంచడం శిక్షగా మారకూడదని సుప్రీంకోర్టు వెల్లడించింది.పీఎంఎల్ఏ లోని సెక్షన్ 45 ప్రకారం ఓ మహిళగా ప్రత్యేక లబ్ది పొందేందుకు ఎమ్మెల్సీ కవిత అర్హురాలు అని కోర్టు తెలిపింది. 45(1) ప్రొవిజన్ మహిళలకు ప్రత్యేక అవకాశాన్ని ఇస్తుందని కోర్టు స్పష్టం చేసింది. కవిత బెయిల్ పిటీషన్ కేసులో.. ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. పీఎంఎల్ఏ కింద చదువుకున్న, ఆధునిక మహిళకు బెయిల్ ఇవ్వడం కుదరని ఢిల్లీ హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సుప్రీం తీవ్రంగా ఖండించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను చట్టంగా అనుమతించలేమని, చదువుకున్న మహిళలకు బెయిల్ ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదు అని, ఎంపీ అయినా, సాధారణ వ్యక్తి అయినా.. న్యాయం ఒకే విధంగా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పింది. పీఎంఎల్ఏ చట్టం విషయంలో హైకోర్టు జడ్జి తప్పుగా వ్యాఖ్యలు చేసినట్లు సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. ఎమ్మెల్సీ కవితను బెయిల్‌పై రిలీజ్ చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

కవితకు చట్టప్రకారమే బెయిల్ మంజూరు

భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చి సుప్రీంకోర్టు న్యాయం పక్షాన నిలిచిందని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. కవితకు బెయిల్ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఆమెకు బెయిల్ రావడం భారాసతోపాటు తెలంగాణ వాదులకు ఊరటనిచ్చే వార్త అన్నారు. మద్యం విధానంలో అక్రమంగా పెట్టిన కేసు అని, ఇందులో ఎలాంటి నిజాలు లేవని మొదట్నుంచి తాము చెబుతున్నామన్నారు. కవితకు బెయిల్ భారాస సాధించిన నైతిక విజయమని చెప్పారు. 'కవిత పోరాటయోధురాలు. ఇవాళ బెయిల్ వచ్చింది. త్వరలో కేసు నుంచి కడిగిన ముత్యంలా బయట పడతారు. ఆమె బెయిల్ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు ఈడీ, సీబీఐకి చెంప పెట్టులాంటివి. దర్యాప్తు సంస్థల కక్ష సాధింపు చర్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టింది. పాలకపక్షం రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న ఈడీ, సీబీఐ తీరుపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని ఎమ్మెల్సీ మధుసూదనాచారి అన్నారు. ఇదిలావుంటే ఆలస్యం అయినప్పటికీ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇవ్వడం సంతోషకర విషయమని మాజీ ఎంపీ, భారాస నేత వినోద్ కుమార్ అన్నారు. భాజపా వ్యతిరేక రాజకీయ నేతలపై ఆరోపణలు లేకపోయి ఉంటే దిల్లీ మద్యం కేసులో 15 రోజుల్లోనే బెయిల్ వచ్చేదని చెప్పారు. బతుకమ్మ పండుగ, తెలంగాణ సంస్కృతిని కవిత ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారని తెలిపారు. మోదీ నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం కొందరిపై మొదట కేసులు పెట్టి ఆ తర్వాత వారిని లొంగదీసుకున్నారు. మేము లొంగి ఉంటే కవిత ఎప్పుడో బయటకు వచ్చేవారు. మేం గట్టిగా నిలబడి కొట్లాడి చట్ట ప్రకారమే బెయిల్ తెచ్చుకున్నాం. ఇది కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికి చేసిన కుట్రగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారు. మండు వేసవిలో కవిత జైలు జీవితాన్ని అనుభవించారు. ఈ కేసులో ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఛార్జ్ షీట్ వేశాక ఇంకా జైల్లో ఎందుకు పెట్టారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఆదేశాలు తీసుకుంటానని ఈడీ న్యాయవాది అన్నారు.. అమిత్ షా అనుమతి తీసుకుంటారా? కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ అనాలోచితంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని వినోద్‌కుమార్ చెప్పారు.

నేడు హైదరాబాద్‌కు కవిత

ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు కావడంతో ఆమె బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఆమెకు బెయిల్ లభించింది. బెయిల్ కోసం రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని సూచించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. దీంతో దాదాపు 165 రోజుల తర్వాత కవిత జైలు నుంచి బయటకు రానున్నారు. మంగళవారం రాత్రి కవిత తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. రాత్రికి ఆమె ఢిల్లీలోనే బస చేశారు. నేడు మధ్యాహ్నం 2:45 గంటలకు ఢిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. కవిత వెంట ఆమె భర్త అనిల్ కుమార్, కేటీఆర్, హరీష్ రావు రానున్నారు. కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. లిక్కర్ కేసులో దర్యాప్తు పూర్తయ్యిందని.. ఛార్జ్ షీట్ కూడా దాఖలైందని ఈ దశలో కవితను జ్యుడీషియల్ కస్టడీలో ఉంచడం సరికాదని అభిప్రాయడింది. సెక్షన్ 45 ప్రకారం ఒక మహిళ బెయిల్ పొందేందుకు అర్హత ఉందని ధర్మాసనం తెలిపింది. గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టిపారేసింది. సెక్షన్ 45 అనేది దుర్బల మహిళలకు మాత్రమే వర్తిస్తుందన్నట్లు హైకోర్టు జడ్జి వ్యవహరించారని పేర్కొంది. సెక్షన్ 45పై కోర్టులు సున్నితంగా వ్యవహరించాలని చెప్పింది. ఒక మహిళ విద్యాధికురాలు అయినంత మాత్రాన ఆమెకు బెయిల్ నిరాకరించడం సరికాదని తెలిపింది. ఈ మేరకు బెయిల్‌ను మంజూరు చేసింది.

# అందరికీ రుణమాఫీ జరిగితీరుతుంది

### - రైతులకు మరోసారి మంత్రి తుమ్మల భరోసా



ఖమ్మం (ప్రజా మంటలు): రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దని, అందరికీ మాఫీ చేసే బాధ్యత ప్రభుత్వానిదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మరోమారు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీపై కలెక్టరేట్ వద్ద రైతు సంఘాలు మంగళవారం ధర్నాకు దిగాయి. విషయం తెలిసిన వెంటనే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడకు చేరుకున్నారు. ధర్నా వద్దకు వెళ్లి రైతు సంఘం నేతలకు రైతులకు రుణమాఫీపై స్పష్టతనిచ్చారు. ఆపై రైతులు తమ ఆందోళనను విరమించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతు రుణమాఫీ అవ్వని రైతులు అపోహ పడొద్దన్నారు. కుటుంబ నిర్ధారణ కానీ రైతుల ఇళ్లకు వ్యవసాయ శాఖ సిబ్బంది వెళ్లి వివరాలు సేకరిస్తారని తెలిపారు. రైతుల ఇంటి వద్దే కుటుంబ నిర్ధారణ చేసి వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. బ్యాంకుల్లో మొత్తం 42 లక్షల రైతులు 31 వేల కోట్లు అప్పు ఉన్నారని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ 18 వేల కోట్ల రైతులు ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతుల రుణమాఫీపై క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామ న్నారు. గత ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీపై కాగ్ నివేదికలో వాస్తవాలు వెల్లడయ్యాయన్నారు. రైతులను గందరగోళం చేసే పనులు చేయొద్దని హితవుపలికారు. సీఎం రేవంత్ రెడ్డి వాగ్దానం చేసినట్లు 31 వేల కోట్లు రుణమాఫీ చేసి తీరుతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి స్పష్టం చేశారు.

# ఉక్రెయిన్ పర్యటనపై పుతిన్‌కు మోదీ ఫోన్..

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ.. చర్చలు, సంప్రదింపులతో వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ పర్యటన వివరాలను పంచుకోవడంతోపాటు సంక్షోభానికి ముగింపు పలికే మార్గాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు."ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాం. రష్యా–ఉక్రెయిన్ మధ్య నెలకొన్న వివాదంపై అభిప్రాయాలను పంచుకున్నాం. శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి–స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని పునరుద్ఘాటించా" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పేర్కొన్నారు.మరోవైపు, ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోదీపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసలు కురిపించారు. తన పర్యటన ద్వారా మోదీ శాంతి సందేశం పంపారని కొనియాడారు. అక్కడ కొనసాగుతున్న మానవతా సాయానికి మద్దతుగా నిలిచారని బైడెన్ వ్యాఖ్యానించారు.

# బీజేపీలో చేరుతున్నా
## - జార్ఖండ్ మాజీ సీఎం చంపయ్ సోరెన్ వెల్లడి
## - అమిత్‌షాతో భేటి

రాంచీ (ప్రజా మంటలు):
జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్ సొంత పార్టీ పెడుతారా.. లేదంటే బీజేపీలో చేరుతారా..? అనే సందిగ్ధానికి తెరపడింది. తాను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నెల 30న బీజేపీలో చేరనున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జార్ఖండ్ బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి, అసోం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ ముందుగానే ప్రకటించారు. చంపాయ్ సోరెన్ ఇప్పుడు స్వయంగా ధ్రువీకరించారు. ఈ నెల 18న నేను ఢిల్లీకి వచ్చినప్పుడే నా స్థానం ఏమిటో స్పష్టం చేశాను. వాస్తవానికి ముందుగా నేను రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావించాను. కానీ ప్రజలలో నాకున్న మద్దతు చూసి నిర్ణయం మార్చుకున్నా. బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నా' అని చంపాయ్ సోరెన్ చెప్పారు. ఈ నెల 30న మీరు బీజేపీలో చేరతారని వార్తలు వినిపిస్తున్నాయి, వాస్తవమేనా అన్న మీడియా ప్రశ్నకు చంపాయ్ సోరెన్ అవునని సమాధానం ఇచ్చారు. కాగా, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ భూకుంభకోణం కేసులో అరెస్ట్ కావడంతో సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో సీనియర్ నాయకుడు చంపాయ్ సోరెన్‌ను సీఎంగా నియమించారు. అయితే గత నెలలో ఆ కేసులో హేమంత్ సోరెన్‌కు బెయిల్ లభించడంతో జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం చంపాయ్ సోరెన్‌తో రాజీనామా చేయించి సీఎం పదవి చేపట్టారు. దాంతో తన నుంచి అవమానకరంగా సీఎం పదవి లాక్కున్నారని చంపాయ్ సోరెన్ మనస్తాపం చెందారు. ఈ నేపథ్యంలో తదనంతర పరిణామాలు చోటుచేసుకున్నాయి.

## రాజ్యసభకు సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం

హైదరాబాద్( (ప్రజా మంటలు):
తెలంగాణలో రాజ్యసభ ఎన్నికల నామినేషన్ల ఉప సంహరణకు ఆగస్టు 27తో గడువు ముగిసింది. రాజ్యసభ అభ్యర్థిత్వానికి కాంగ్రెస్ నుంచి అభిషేక్ సింఘ్వీ, ఇండిపెండెంట్ గా పద్మరాజన్ నామినేషన్ వేశారు. అయితే ఎమ్మెల్యేలు బలపర్చకపోవడంతో పద్మరాజన్ నామినేషన్ తిరస్కరించారు. దీంతో అభిషేక్ సింఘ్వీ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అభిషేక్ సింఘ్వీ 2001 నుంచి కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఉన్నారు. కే.కేశవరావు రిజైన్ తో రాజ్యసభ స్థానానికి బై ఎలక్షన్ జరుగుతోంది. సెప్టెంబర్ 3న ఎన్నిక జరగాల్సి ఉంది. అయితే ప్రతిపక్షాల నుంచి ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ప్రతిపక్ష పార్టీలకు మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు లేకపోవడంతో అభ్యర్థిని ప్రకటించలేదు.

# కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటన .. బెంగాల్‌లో మళ్లీ నిరసనలు
## - పోలీసులపైకి రాళ్లు రువ్విన విద్యార్థులు
## - ఉద్రిక్తంగా మారిన ఆందోళన
## - పలువురు విద్యార్థుల అరెస్టు

కోల్‌కతా (ప్రజా మంటలు):
పశ్చిమ బెంగాల్ లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం 'పశ్చిమబంగా ఛాత్ర సమాజ్' మంగళవారం నిరసన చేపట్టింది. 'నబన్నా అభియాన్' పేరుతో హావ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే, వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలుకొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సీఎం మమతా బెనర్జీ నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు.అలాగే ఈ మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమయ్యారని భాజపా నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికి సువేందు బదులిస్తూ.. "ఆ విద్యార్థుల కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్.. కోర్టులో కలుద్దాం" అని పోస్టు పెట్టారు.ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం 6 వేలమందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌లోని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకివచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకునేందుకు అధికారులు ఈ విధంగా చేశారు. ఈ మార్చ్ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా(సచివాలయం) ర్యాలీ భాజపా–ఆర్ఎస్ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారాట్ తీవ్ర విమర్శలు చేశారు.

# చెరువును ఆక్రమించలేదు..
## - నా గెస్ట్ హౌజ్ అక్రమమైతే కూల్చేయండి
## - ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్( (ప్రజా మంటలు):



ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు.చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు. "ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే నేనే కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు.ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నా" అని చెప్పారు.

# హేమ కమిటీ రిపోర్టు ప్రకంపనలు
## - మళయాళ చిత్రపరిశ్రమలో కలకలం
## - అమ్మ అధ్యక్ష పదవికి మోహన్ లాల్ రాజీనామా

తిరువనంతపురం (ప్రజా మంటలు):
మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళల స్థితిగతులపై జస్టిస్ హేమ కమిటీ సమర్పించిన నివేదికలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదిక పేర్కొంది. దీనిపై తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు మోహన్‌లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులున్న మొత్తం పాలక మండలి పదవుల నుంచి వైదొలిగింది. ఈ మేరకు 'అమ్మ' సంఘం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. కమిటీలోని కొంతమంది సభ్యులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దీంతో నైతిక బాధ్యతగా వీరంతా రాజీనామా చేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. మూకుమ్మడి రాజీనామాలతో మలయాళ చిత్రమండలిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలల్లోగా సమావేశం నిర్వహించి కొత్త పాలక మండలిని ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 'అమ్మ' సంఘానికి మోహన్‌లాల్ అధ్యక్షుడిగా ఉండగా.. నటులు జగదీశ్, జయన్ చేర్తలా, బాబురాజ్, కళాభవన్ షాజన్, సూరజ్ వెంజారమూడు, టొవినో థామస్ తదితరులు సభ్యులుగా ఉన్నారు. ఇటీవల జస్టిస్ హేమ కమిటీ షాకింగ్ నివేదిక అనంతరం పలువురు నటీమణులు సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దర్శకుడు రంజిత్, నటులు సిద్ధిఖీ, బాబురాజ్, జయసూర్య, ముకేశ్, సూరజ్ వెంజారమూడు సహా పలువురిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఇటీవల అమ్మ జనరల్ సెక్రటరీగా ఉన్న సిద్ధిఖీ తన పదవికి రాజీనామా చేశారు. 2017లో మలయాళ నటి కిడ్నాప్ కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లైంగిక వేధింపులకు రౌడీలను వినియోగించినట్టు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో అతడు అరెస్టయ్యాడు. ఈ నేపథ్యంలోనే మాలీవుడ్‌లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసేందుకు కేరళ ప్రభుత్వం 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల తమ నివేదికను సమర్పించింది.

# కొలిక్కిరాని పదవులు పందేరం
## ఎదురుచూపులతో కార్యకర్తల్లో నైరాశ్యం
## బాబు నిర్ణయం కోసం నేతల చూపు

అమరావతి,ఆగస్ట్27 (ప్రజా మంటలు):
వైకాపా ఐదేళ్ల దాష్టీకాన్ని, అణచివేతను ఎదుర్కొని నిలబడ్డ కార్యకర్తలకు ఇంకా ఊరట దక్కడం లేదు. నామినేటెడ్ పదవుల కోసం వారు ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. కూటమి ప్రభుత్వం కావడంతో ఆచితూచి పదవులను కట్టబెట్టాల్సిన అవసరం ఏర్పడింది. గతంలోలాగా చ ంద్రబాబు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకునే అవకావం లేదు. బిజెపి, జనసేనను ఒప్పించి పదవులు అందచేయాలి. దీంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం ఏర్పాడి నాలుగు నెలలు కావస్తున్నా ఎదురుచూపులు తప్పడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి తిరుగులేని విజయాన్ని సాధించి, ప్రబుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీంతో టిడిపి, జనసేన, బిజెపి క్యాడర్ అంతా నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. ఐదేళ్ల పాటు పడిన కష్టాలను.. కేసులని పదవులు పొందడం ద్వారా మర్చిపోవాలని అనుకుంటున్నారు. కానీ రోజులు గడిచిపోతున్నాయి ... పదవుల పందేరం మాత్రం జరగడం లేదు. ఎప్పుడో రెండు నెలల కిందటే కార్యకర్తల నుంచి అభిప్రాయసేకరణ జరిపారు. కానీ ఇప్పటి వరకూ ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. నామినెటెడ్ పదవుల్లో ఓ ఫార్ములాను సిద్ధం చేశారని ప్రచారం జరిగింది. 70 శాతం టీడీపీకి.. మిగతా ముప్పై శాతం జనసేన, బీజేపీకి పంచుతారని చెప్పుకున్నారు. అయితే క్యాడర్ మొత్తం టీడీపీదే ఉంటుంది. పొత్తులు ఉన్న చోట్ల త్యాగం చేసి.. ఆయా పార్టీల విజయాలకు పని చేసింది తామేనని టీడీపీ నేతలంటున్నారు. జనసేన పార్టీకి అభిమానులు ఉన్నారు కానీ.. క్యాడర్ లేదని.. ఇప్పుడు ఆ పార్టీలో ఉన్నారన్న కారణంగా పదవులు ఇస్తే పని చేసిన టీడీపీ నేతలు అసంతృప్తికి గురవుతారన్న భావన ఉందంటున్నారు. అలాగే బీజేపీ విషయంలోనూ అదే జరుగుతుందని ... అందుకే పదవుల ప్రకటన ఆలస్యమవుతోందని చెబుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేయకపోయినా.. పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇచ్చేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ఇలాంటి పదవుల్లో చాలా కీలకమైనవి ఉన్నాయి. టీటీడీ చైర్మన్.. ఏపీఐఐసీ చైర్మన్ వంటి పదవులకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అందుకే వాటికి పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే కేబినెట్ హోదా ఉన్న పదవులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వాటన్నింటి కోసం పార్టీ కోసం శ్రమ పడిన వారు ఎదురు చూస్తున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఏదీ తేల్చలేకపోతున్నారు. ఇదిగో అదిగో ఊరిస్తున్నారు. ఈ క్రమంలో పదవులు ఫలానా వాళ్లకే నంటూ విస్తృత ప్రచారం కూడా సోషల్ మీడియాలో జరుగుతోంది. అందులో ఎంత నిజం ఉందన్నది ఎవరికీ తెలియదు. ÷లుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాడర్ లో కాస్త అసంతృప్తి ఉంది. వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న భావన ఓ వైపు.. పదవులు రావడం లేదని అసహనానికి గురవుతున్నారు. ముందుగా అగ్రనేతలకు ఇవ్వాల్సిన పదవులు భర్తీ చేస్తే ఆ తర్వాత మండల గ్రామ స్థాయి నేతలు .. మార్కెట్ యార్డ్ సహా ఇతర పోస్టుల కోసం ఎదురు చూస్తూంటారు. గతంలో కన్నా.. టీడీపీ నేతలు గత ఐదేళ్లలో పడిన కష్టమే ఎక్కువ. అందుకే వారు ప్రతిఫలం రావాలని కోరుకుంటున్నారు. చంద్రబాబు నాయుడు ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది ముఖ్యం. ఇరు పార్టీల నేతలను ఒపపించి పదవులను కట్టబెట్టాల్సి రావడంతో సమజంగానే ఆలస్యం జరుగుతోంది.

# ఓవైసీ బ్రదర్స్‌కు బెదరవద్దు
## అక్రమాల కూల్చవేత కొనసాగించాలి
## రేవంత్‌కు పూర్తి మద్దతు తెలిపిన ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్,ఆగస్టు 27 (ప్రజా మంటలు):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మద్దతు తెలిపారు. చెరువులను కాపాడాలని సీఎం సంకల్పం తీసుకోవటం అభినందనీయమని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం పూర్తి కావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఓవైసీ బ్రదర్స్ బెదిరింపులకు భయపడొద్దని ఎమ్మెల్యే తెలిపారు. వేలమంది యువత మద్దతు ఉందని అక్బరుద్దీన్ బెదిరిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాదిరి భయపడకుండా రేవంత్ రెడ్డి ముందుకెళ్ళాలని సూచించారు. ఓవైసీ బ్రదర్స్‌ను బొక్కలో వేసిన సీఎంగా కిరణ్ కుమార్ రెడ్డికి పేరుందని గుర్తుచేశారు. ఉచిత విద్య పేరుతో ఓవైసీ సోదరులు కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. చెరువులో 12ఎకరాలు ఆక్రమించి ఫాతిమా కాలేజ్‌ను నిర్మించారన్నారు. అసదుద్దీన్ ఓవైసీ బంగ్లా కూడా ప్రభుత్వ స్థలంలోనే ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎంకు గులాంగిరి చేసిందని విమర్శించారు. కలెక్టర్ సాయంతో గోషామహాల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయని రాజాసింగ్ పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తూ హైడ్రా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అయితే హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడ లో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కావాలంటే నాపై మళ్లీ బు÷–లలెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా. వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బు÷–లలెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని' అక్బరుద్దీన్ సూచించారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ వ్యాఖ్యలతో సల్కం చెరువు కబ్జా విషయం హాట్ టాపిక్ గా మారింది. ఎవరి నోట విన్నా ఇదే చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి సర్కార్.. ఒవైసీ బ్రదర్స్‌కు చెందిన విద్యాసంస్థలను కూల్చుతుందా? లేదా? అనేది సస్పెన్స్‌ను తలపిస్తోంది. ఓవైసీ బ్రదర్స్ నిర్మించిన అక్రమ నిర్మాణాలు కూల్చాలంటూ హైడ్రాకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు అందుతున్నాయి. చెరువును మట్టితో పూడ్చేసి భారీ భవనాల నిర్మాణం గావించారు . 2016 – 2021 లో కబ్జాకు గురైనట్టు నిర్ధారణ అయ్యింది.

## ఒలంపిక్ సంఘాన్ని ప్రక్షాళన చేస్తాం: కేశినేని చిన్ని

విజయవాడ,ఆగస్టు 27 (ప్రజా మంటలు):
ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి క్రీడలకు అందుబాటులో ఉంచుతామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. విజయవాడలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ ఒలింపిక్ సంఘం ఇంకా వైసీపీ నేతల కబ్జాలోనే ఉందని ఆరోపించారు. అసోసియోషన్‌లోని నలుగురు వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని, దాదాపు 340 కేసుల్లో అసోసియేషన్ చిక్కుకుందని విమర్శించారు. గత ప్రభుత్వం మితిమీరిన రాజకీయ జోక్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా భూ అక్రమాలు జరిగాయని వివరించారు. అగ్రిగోల్డ్, దేవాదాయ, చెరువులు కూడా వేటినీ వైసీపి నాయకులు వదల్లేదని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి ప్రజలకు మేలు చేస్తామని స్పష్టం చేశారు. అంతకు ముందు కృష్ణాష్టమి వేడుకులో పాల్గొని పూజలు చేశారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా తరహా చర్యలు
## ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరిక

విజయవాడ,ఆగస్టు 27 (ప్రజా మంటలు):
ఏపీలోని ఆర్థిక రాజధాని విశాఖలో అక్రమ నిర్మాణాలు చేపడితే హైదరాబాద్‌లో మాదిరిగా హైడ్రా తరహ చర్యలు మొదలు పెడుతామని విశాఖ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం విశాఖపట్నం లోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును మంత్రి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమ నిర్మాణాలతో పర్యావరణానికి, ప్రజలకు అనేక విధాలుగా నష్టం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేశారని ఆరోపించారు. పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ నిర్మాణాలను ఆపకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని తెలిపారు. ఈ నిర్మాణంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నామని వెల్లడించారు. 2023లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద కేంద్రం నుంచి రూ. 450 కోట్ల నిధులు వస్తే వాటని ఇతర వాటికి మళ్లించారని దుయ్యబట్టారు.

# కర్ణాటకలో మరొకసారి కుర్చీలాట
## సిద్దరామయ్యను దించే ఎత్తులు - అస్తిరపరిచే కుట్రలో బిజెపి
## చాపకింద నీరులా యత్నాలు

బెంగళూరు,ఆగస్ట్27(ప్రజా మంటలు):
కర్ణాటకలో మరొకసారి సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. గవర్నర్‌ను ఉపయోగించి బిజెపి చాపకింద నీరులా పావులు కదుపుతోంది. సిఎం సిద్ధరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలో పడింది. సిద్ధరామయ్య ఎంతగా బలహీనపడితే డికె శివకుమార్ అంతగా బలపడతారు. తాను కోరుకున్న సిఎం కుర్చీని దక్కించు కుంటారు. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ సిఎం పదవిపై తొందరపడి నిర్ణయం తీసుకునే పరస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం లేదు. ఎందుకంటే ఇది పార్టీలో తీవ్ర ప్రభావం చూపగలదన్న భయంలో ఉన్నారు. కర్నాటకలో ఏమాత్రం మార్పునకు మొగ్గ చూపినా దాని ప్రభావం వెంటనే తెలంగానపై పడుతుంది. ఇక్కడా మార్పు కోసం పోరాడేందుకు అనేకులు సిద్దంగా ఉన్నారు. అయితే సిద్దరమాయ్య కేసులను దృష్టిలో పెట్టుకుని సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. 'మాడా భూములు', 'వాల్మీకి కార్పొరేషన్', 'రాష్ట్ర వక్ఫ్ బోర్డు' ఇలా వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న సిద్దరామయ్య సిఎం పదవి నుంచి దిగిపోవడానికి సిద్ధమైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో సిద్దరామయ్యకు అధిష్టానం అండగా నిలవడంతో పెద్దగా ప్రభావం కనిపించడం లేదు. లేకపోతే ఈ పాటికి కర్నాటకలో రచ్చ మొదలయ్యేది. సిఎం పదవి కోసం పోటీ రాజకీయాలు జరుగుతున్నా..అధిష్టాన అండతో పెద్దగా బయటపడడం లేదు. గతంలో లాగా ఇప్పుడు కాంగ్రెస్‌లో ధిక్కార రాజకీయాలు తగ్గాయి. కాంగ్రెస్‌లో ప్రతి చిన్న నిర్ణయానికి అధిష్టాన నిర్ణయంపై ఆధారపడతారు కనుక సిద్దరామయ్య కూడా ఏ పనిచేసినా అధిష్టానం కనుసన్నల్లోనే పనిచేస్తున్నారు. అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా వీరవిధేయత ప్రకటించినంత కాలం పదవికి ఢోకా లేదు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ముఖ్యమంత్రి నిర్ణయాలను, వ్యక్తిగత స్వేచ్ఛా నిర్ణయాలపై నిఘా పెట్టి ఎప్పటి కప్పుడు అధిష్టానానికి కొందరు సమాచారం చేరవేస్తూనే ఉంటారు. కర్ణాటకలో తాజా పరిణామాలతో కనీసం 15 నెలలు కూడా కాకముందే సిఎం పదవి కోసం కుర్చీలాట మొదలైంది. సిఎం సిద్దరామయ్య వరుస స్కాంలతో ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉండడంతో కన్నడ రాజకీయం రసకందాయంలోపడింది. ప్రస్తుతం ఇదే అదనుగా సిఎం పోస్టు కోసం కీలక నేతలు తెరవెనక మంత్రంగాలు మొదలుపెట్టారు. కర్ణాటకలో సిఎం మార్పు త్వరలోనే జరుగునున్నట్లు పరిస్థితులు తెలుపుతున్నాయి. ఇదే అదనగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ తెరవెనక మంత్రంగాన్ని ప్రారంభించినట్లు తెలుస్తున్నది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరూ డికె శివకుమార్ సిఎం అవుతారని అంచనాలు వేశారు. అయితే అధిష్టానం అనూహ్యంగా సిద్దరామయ్యను తెరమీదకు తెచ్చింది. సిఎం పదవిని కట్టబెట్టింది. దీనిపై డికె వర్గం ఎంఎల్‌ఎలు గుర్రుగా ఉన్నారు. కానీ, మెజారిటీ ఎంఎల్‌ఎలు మద్దతు సిద్దరామయ్యకు ఉండడంతో ఇంతకాలం సిఎం పదవికి ముప్పుకలగలేదు. డికెకు ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చి అధిష్టానం బుజ్జగించింది. మల్లికార్జున ఖర్గే లేదా మంత్రి జి పరమేశ్వర్‌కు కట్టబెట్టాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. దీంతో డికె శివకుమార్ ఉన్నపళంగా సోమవారం రాత్రి జార్కిహోళిని కలిశారు. ఒకవేళ సిఎంగా తనను ప్రతిపాదించి మద్దతు ప్రకటిస్తే కెపిసిసి అధ్యక్ష పదవి వచ్చేలా తాను అధిష్టానాన్ని ఒప్పిస్తానని జార్కిహోళికి డికె ఆఫర్ చేసినట్లు తెలుస్తున్నది. కాగా ఇప్పటికే జార్కి హోళికి 20 మంది ఎంఎల్‌ఎల మద్దతు ఉంది. అందుకే జార్కి హోళి, డికె శివకుమార్‌కు తాను మద్దతు ప్రకటించలేదు. వాల్మీకి (ఎస్‌టి) వర్గానికి చెందిన బలమైన నేతగా అధిష్టానం తనను సిఎంగా ప్రకటిస్తుందన్న ఆశ ఆయనలో బలంగా ఉంది. శివకుమార్, మల్లికార్జున ఖర్గే, జార్కి హోళి ప్రస్తుతం సిఎం రేసులో ఆశావహులుగా ఉన్నారు. దళిత వర్గ ప్రజలు, వాల్మీకి గురుపీఠ స్వామిజీ ప్రసన్నానంద మాత్రం జార్కిహోళికే తన మద్దతు ప్రకటించారు. మరోవైపు కాంగ్రెస్‌యేతర ప్రభుత్వాలను ఏదో మిషతో కూల్చివేయాలని బిజెపి పొంచి చూస్తూనే ఉంది. గత పదేళ్ళలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలను తనకు స్వయంగా బలం లేక పోయినా విపక్ష ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టో, దర్యాప్తు సంస్థలతో భయపెట్టో రెండుగా చీల్చి ఆ ప్రభుత్వాలను పడగొట్టిన చరిత్ర బిజెపిది. మరోసారి కర్నాటక కాంగ్రెస్‌పై తన పంజా విసిరింది. 'ముడా' స్కాంలో సిద్దరామయ్యను విచారణకు ఆదేశించడం ద్వారా గవర్నర్ వ్యవస్థను మరోసారి బిజెపి దుర్వినియోగ పర్చింది. అందుకే కర్ణాటక గవర్నర్ బిజెపి పెద్దలు చెప్పినట్లు విచారణకు అనుమతి ఇచ్చారు. ఇలాంటి సమయంలోనే కాంగ్రెస్ అధిష్టానం సిద్దరామయ్యకు అండగా నిలబడడంతో డికె శివకుమార్‌కు తక్షణ ప్రయోజనం కలగకపోవచ్చు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

## బండి వ్యాఖ్యలు కోర్టు ధిక్కారం - కేటీఆర్

హైదరాబాద్ ప్రజామంటలు

ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయటంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. సుప్రీంకోర్టుకు ఉద్దేశాలు ఆపాదించేలా కామెంట్స్ చేసిన బండి సంజయ్ తీరును తప్పుబట్టారు. ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలా విజయమంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ లాయర్ చేసిన కృషితో ఒకరికి బెయిల్ వస్తే బీఆర్ఎస్ సపోర్ట్ కారణంగా ఒకరు రాజ్యసభలో స్థానం పొందారంటూ వివాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోసం తొలుత వాదనలు వినిపించిన లాయర్‌కు కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సీటు వచ్చేలా కేసీఆర్ రాజకీయ చతురత ప్రదర్శించారంటూ ఆయన చేసిన ట్వీట్ చేశారు. వైన్ అండ్ డైన్ క్రైమ్ లో పార్టనర్స్ అయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కంగ్రాట్యులేషన్స్ అంటూ స్థాయిని మరిచి సుప్రీంకోర్టు తీర్పును అపహాస్యం చేసేలా బండి సంజయ్ కామెంట్స్ చేశారు. దీనిపై కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర హోంశాఖ సహాయశాఖ మంత్రిగా ఉన్న బండి సుప్రీంకోర్టు తీర్పుపై అభ్యంతరం వ్యక్తం చేయడం సరికాదని తెలిపారు. గౌరవప్రదమైన స్థానంలో ఉండి ఇలా స్పందించడమేంటని నిలదీశారు. ఈ వ్యాఖ్యలను కోర్టు ధిక్కారంగా తీసుకుని బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



### అసమానతల భారతమా ?

పరితపిస్తోంది నాదేశం..పరిణామం కోసమని..
పాల కోసం పసిపిల్లలు ఏడుస్తున్న నాదేశంలో
సినిమా హీరోల పోస్టర్లకు
పాలాభిశేఖం చేస్తోంది నాదేశంశా

నా దేశంలో అంతస్థుల్లో ఒకడు
ఆకాశాన్ని తాకుతుంటే
అసమానతలతో మరొకడు
అట్టడుగునే మిగిలిపాయే
అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నా దేశం..
అవినీతిలో మాత్రం ముందుండెశా

నా దేశంలో..పాతిక సంవత్సరాల
వయసున్న యువత నిద్రపోతుంటే
పండు ముసలి నాయకులు
నా దేశాన్ని పాలిస్తుంటేశా
ఈ యువతరం మేల్కొనేదెప్పుడో
ప్రశ్నించేదెప్పుడో పాలించేదెప్పుడో

డెబ్బై ఎనిమిదేళ్ళ నా స్వతంత్ర భారతమా
స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాల
ఆశయాలను సాధించేదెప్పుడో
అసమానతలు తొలిగేదెప్పుడో
సామాన్యుడి జీవితం మారేదెప్పుడో

- కోనేటి నరేష్,
శ్రీ సత్యసాయి జిల్లా,
8499847863.

## కేసుల్లో జాప్యం..తీర్పుల అమలులో నిర్లక్ష్యం !

మన న్యాయవ్యవస్థ ఇంకా బ్రిటిష్ కాలంనాటి పరిస్థితులకు అనుగుణంగానే సాగుతోంది. న్యాయ వ్యవస్థతో పాటు చట్టాలు, శిక్షల్లో భారతీయీకరణ జరగాల్సి ఉంది. ఇటీవల మన ఐపిసి స్థానంలో కొత్త చట్టాలు ప్రవేశ పెట్టిన దరిమిలా దీనిపై చర్చ చేయాలి.ఎందుకంటే పెరుగుతున్న నేరాలు,కొత్తకొత్త మోసాలు, ఐటి,ఆన్‌లైన్ మోసాలు, అత్యాచారాలు వంటి వాటిని పరిశీలించి చట్టాలను మార్పు చేసుకోవాల్సి ఉంది. కోల్‌కతా ఆస్పత్రిలో డాక్టర్ హత్యాచారం తరవాత అనేక ఘటనలు మళ్లీ జరుగుతూనే ఉన్నాయి. అత్యాచారాలపై ప్రజల్లో భయం లేకుండా పోతున్నది. దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఇంతవరకు అసలు దోషులను పట్టుకోలేదు. మన పోలీస్ వ్యవస్థ పక్కాగా లేదనడానికి ఇదే నిదర్శనం. ఇకపోతే లిక్కర్ కేసులో సత్వర విచారణ సాగడం లేదు. బెయిల్ రాకుండా నేతలను జైలుకు పంపిస్తున్నారు. అలాగే నేతల అవినీతి పైనా విచారణ సాగడం లేదు.సామాన్యులకు న్యాయం అందకుండా పోతోంది. నిరంతరం రాజకీయ కేసులు తప్ప సామాన్యుల పక్షాన న్యాయవ్యవస్థ బలంగా నిలబడడం లేదు. నేటికీ ఎందరో చేయని నేరాలకు జైళ్లలో మగ్గుతున్నారు. ఇలాంటి వారిని ఎలా బయటకు తీసకుని వస్తారన్నది కూడా ముఖ్యం. అలాగే ఎలాంటి కేసునైనా కనీసం 3నెలల్లో ముగించి తీర్పును ఇచ్చేలా కఠిన చట్టాలను అమలు చేయాలి. అంబేద్కర్ మహాశయుడి ఆలోచనలకు అందని విధంగా మన రాజకీయాలు మారుతున్నాయి. రాజ్యాంగాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని నాయకులు రాజ్యమేలుతున్నారు. అవినీతికి పాల్పడ్డా పెద్దగా శిక్షలు పడడం లేదు. నెలరోజుల్లోగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఏవైనా కేసులు ఉంటే తేల్చేయాలి. ఏళ్లతరబడి కేసులను నాన్చేయడం వల్ల ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోతోంది. చిట్టచివరకు ఎన్నికల ముందు తీర్పులు వ్యతిరేకంగా వచ్చినా చేయగలిగేది ఏమీ లేదు. కనుక వీటిపైనా దృష్టి సారించాల్సి ఉంది. న్యాయవ్యవస్థ లో సమూల మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా స్థానిక భాషల్లో కోర్టు కార్యకలాలపాలు సాగాలి. అప్పుడే ప్రజలకు కూడా ఏం జరుగుతుందో తెలుస్తుంది. కోర్టుల్లో న్యాయ చర్చలను స్థానిక భాషల్లో చర్చించేలా చట్టం చేసుకోవాలి. గతంలో ప్రధాని మోడీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాబట్టి ఇప్పుడీ విషయంపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రజలకు అర్థంకాని భాషలో కాకుండా ప్రజలకు అర్థం అయ్యే భాషలో న్యాయచర్చలు సాగాలి. కోర్టుతీర్పులు స్థానిక భాషల్లో విడుదల చేయాలి. పాలకులు పేదలకు న్యాయన్ని చేరువ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలి. అనేక సంస్కరణలు తీసుకుని వచ్చామని చెబుతున్న ప్రధాని మోడీ ఈ న్యాయవ్యవస్థలో ఉన్న లోటుపాట్లను గుర్తించి తక్షణ చర్యలకు పూనుకోవాలి. పార్లమెంట్ వేదికగా దీనికి శాశ్వత పరిష్కారం చూపాలి. ఇప్పటివరకు పనిచేసిన న్యాయమూర్తులు ఆయా సందర్భాల్లో తమ విలువైన సూచనలు చేశారు. వాటిని సలహాలుగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలి. ప్రజలకు ఏంచేస్తే సత్వర న్యాయం అందుతుందో ఆలోచించాలి.

అవసరమైతే మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులతో కమిటీలు వేసి వారి సలహాలు తీసుకోవాలి. ప్రతిపేదవాడికి న్యాయం అందించడమే న్యాయమూర్తి ప్రధాన లక్ష్యం కావాలి. దేశంలో న్యాయం పట్ల జరుగుతున్న ఆలస్యాన్ని గుర్తించి సత్వర న్యాయం అందేందుకు అసవరమైన చర్యలను చేపట్టాలి. నిర్ణీత కాలంలోగా న్యాయ విచారణలు, తీర్పులు వచ్చేలా చట్టబద్దం చేసుకోవాలి. ఇదే సందర్భంలో పెండింగ్ కేసులు సమస్యగా మారాయని కూడా గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ప్రతి తీర్పులోనూ ప్రజలకు న్యాయం జరిగిందన్న భావన కలగించాలి. రాజకీయ నాయకుల కేసుల విషయంలో త్వరగా విచారణ జరిపి శిక్షలు వేస్తే మంచిది. కోర్టు తీర్పులను అమలు చేయని ప్రభుత్వాలపై కఠిన చర్యలకు అవకాశం ఉండాలి. ఇటీవల పలువురు సుప్రీం చీఫ్ జస్టిస్‌లుగా పనిచేసిన వారు న్యాయవ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇవన్నీ కూడా పేదలకు సత్వర న్యాయం అందాలన్న తపనతో చేసినవే తప్ప మరోటి కాదు. భారత న్యాయ వ్యవస్థ సాధారణ ప్రజలకు ఎంతో దూరంలో నిలిచిందన్న ఆరోపణల్లో వాస్తవాలను గుర్తించాలి. ఇప్పటికీ కోట్ల మంది అణగారిన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అవసరం ఉంది. తమకు అన్యాయం జరిగిందని భావించిన ప్రతి వారూ కోర్టులకు వెళ్లడం లేదు. ఎందుకంటే కోర్టులకు వెళితే తేలేదేమీ లేకపోగా అనవసర కాలయాపన, డబ్బులు దండగ అన్న భావనలో ప్రజలు ఉన్నారు. అవసరమైన వెంటనే న్యాయ వ్యవస్థను ఆశ్రయించడానికి ఇంకా వారు జంకుతూనే ఉన్నారు. న్యాయవ్యవస్థ రాజ్యాంగబద్ధమైన విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ నిర్ణీత కాలవ్య వధిలో కోర్టుల్లో కేసులు తేలడంలేదు. తీర్పులు వచ్చాక అమలు కావడం లేదు. వివేకానందరెడ్డి హ్యతకేసు, కోడికత్తి కేసు, లిక్కర్ కేసు, జగన్ అవినీతి కేసులు ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఎంతలా జాప్యం జరుగుతుందో చూడవచ్చు. పోలీసుల విచారణలో జాప్యం.. కోర్టుల్లో జాప్యం వంటివన్నీ పోవాలి.

కేసు తీవ్రతను బట్టి సత్వర విచారణ, తీర్పులు రావాలి. ఇందుకు అవసరమైతే.. మనదేశం వేల ఏళ్లుగా అనుసరించిన రాజ్యాంగ వ్యవస్థలను, న్యాయవ్యవస్థలను, ఇతర దేశాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి. నిజానికి కోర్టులు, రాజ్యాంగం పట్ల ప్రజలకు సరైన అవగాహన లేదు. ప్రజలను కోర్టులకు చేరువ చేయడం రాజ్యాంగ విధి కావాలి. రాజ్యాంగం అంటే పాలకులకు సంబంధించిన వ్యవహారంగా ఉండరాదు. న్యాయ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు, విశ్వాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించాలి. స్థానికంగగా న్యాయస్థానాలను పెంచి సత్వర న్యాయం కలిగించాలి. మన న్యాయ వ్యవస్థ, ప్రొసీడింగ్స్ ఇంకా ఆంగ్లేయులనాటి విధానాలనే అవలంబిస్తోందన్న ఆరోపణల నుంచి బయటపడి పటిష్ట మైన న్యాయ చట్టాలను రూపొందిం చాలి. దీనిని ప్రాతిపదికగా తీసుకుని మన పాలకులు న్యాయ వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. సత్వర న్యాం అందడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. కోల్‌కతా అత్యాచార కేసులో సత్వర విచారన పూర్తి చేసి దోషులను బహిరంగంగా ఉరితీస్తే తప్ప ప్రజల్లో మార్పు రాదు. మహిళలకు భద్రత దక్కదు.

## బిఆర్ఎస్ పాపాల చిట్టాలో సిఎంఆర్ఎఫ్

### చికిత్సలు..రోగులు లేకుండానే నిధులు కాజేత - తీగ లాగితే కదులుతున్న నేతల డొంక

హైదరాబాద్ ప్రజామంటలు :గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పాపాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. కొన్ని సమస్యలను బిఆర్ఎస్ నేతలు స్వయంగా తెలియ చేసి తమ పాపాలను తామే బయటపెట్టుకుంటున్నారు. కెటిఆర్, హరీష్ రావులు లేవనెత్తుతున్న సమస్యలన్నీ కొత్తగా వచ్చినవి కావు. వారు ప్రస్తావించే అంశాలన్నీ పదేళ్లుగా వారి పాలనలో ఉన్నవే. స్కూళ్లల్లో టీచర్ల కొరత, స్కూళ్లు మూసివేత, ఆస్పత్రులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ బిఆర్ఎస్ పాపాలకి ఉదాహరణలుగా చెప్పుకోవాలి. తాజాగా రాష్ట్రంలో వెలుగులోకి వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ స్కామ్ కూడా ఇందులో ఒకటి. తాజాగా ప్రభుత్వం దృష్టి పెట్టడంతో కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాకం బట్టబయలైంది. రోగులకు చికిత్స అందించ కుండానే నకిలీ బిల్లులతో సిఎంఆర్ఎఫ్ నిధులు కొట్టేసి మోసాలకు పాల్పడ్డట్లు తాజాగా సిఐడి గుర్తించింది. ఈ మేరకు ప్రజల సొమ్మును లూటీ చేసిన ఆసుపత్రులపై కేసులు నమోదు చేసిం ది. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, కరీం నగర్, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లోని మొత్తం 28 ప్రైవేటు ఆసుపత్రులపై ఆరు కేసులను సిఐడి బుక్ చేసింది. గతేడాది ఏప్రిల్‌కు ముందు ఆసుపత్రులు ఈ దందాను నిర్వహించినట్లు ఎఫ్ఐఆర్‌లో సిఐడి వెల్లడించింది. నకిలీ బిల్లులతో ప్రైవేటు ఆసుపత్రులు ముఖ్యమంత్రి సహాయనిధి డబ్బులను దుర్వినియోగం చేస్తున్నాయనే ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. ఇప్పుడు బయటపడుతున్న కుంభకోణాలపై కెటిఆర్, హరీష్ రావులు స్పందించడం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, ఆసుపత్రి సిబ్బంది కలిసి నిధులు దోచేశారని తన ఎఫ్ఐఆర్‌లో తెలిపింది. దీనిపై సచివాలయ రెవెన్యూ మంత్రిత్వ శాఖ సెక్షన్ ఆఫీసర్ డిఎస్ఎన్ మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇందులో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఫిర్యాదులో పొందు పరిచారు. ఈ కుంభకోణంలో కొందరు బడా నాయకులు సైతం ఉన్నట్లు తేలింది. దీనితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. విచారణను సిఐడికి బదలాయించారు. రంగంలో దిగిన సీఐడీ అధికారులు తమ దర్యాప్తును ఉధృతం చేశారు. పలు ఆసుపత్రులపై ఈ ఎఫ్ఐ ఆర్‌లు నమోదవ్వడంతో సిఎం సహాయ నిధి జాబితా నుంచి తొలగించారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో గతంలోనే మాజీ మంత్రి, ప్రస్తుత బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు వద్ద ఎంట్రీ ఆపరటర్‌గా పని చేసే వ్యక్తిపై సైతం కేసు నమోదైంది. కరుణ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్ సదన్ ఎక్స్ రోడ్, శ్రీ కృష్ణ హాస్పిటల్, సైదాబాద్, జనని హాస్పిటల్, సైదాబాద్, హిరణ్యా హాస్పిటల్, మీర్‌పేట్, డెల్టా హాస్పిటల్, హస్తినాపురం, శ్రీ రక్షా హాస్పిటల్, బిఎన్ రెడ్డి నగర్, ఎంఎంఎస్ హాస్పిటల్, సాగర్ రింగ్ రోడ్, ఎడిఆర్ఎం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, శారదానగర్,ఎంఎంవి ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపేట, శ్రీ సాయి తిరుమల హాస్పిటల్, బైరామల్ గూడ. ఖమ్మంలో : శ్రీ శ్రీకర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, డా. జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్, శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, మెగశ్రీ హాస్పిటల్, బోనకల్. నల్గొండలో : నవీనా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ, అమ్మ హాస్పిటల్, రైల్వే స్టేషన్ రోడ్. కరీంనగర్‌లో : సప్తగిరి ఆసుపత్రి, జమ్మికుంట, శ్రీ సాయి ఆసుపత్రి, పెద్దపల్లి. వరంగల్ లో : రోహిణి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్., హనుమకొండ. మహబూబాబాద్‌లో: శ్రీ సంజీవిని హాస్పిటల్, సిద్ధార్థ హాస్పిటల్. వివరాలు వెల్లడయ్యాయి. వీటి వెనక బిఆర్ఎస్ నేతల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది.

## అనుభవమే అసలు గురువు ! ( ఆధ్యాత్మిక చింతన )


అనుభవమే మనకు అతిపెద్ద గురువు. అది ఒక్కటే మంచీ చెడూ రెండూ తెలియ చేస్తుంది. ఏది చేయాలో చేయకూడదో మన అంతరాత్మ చెబుతూనే ఉంటుంది. మనం సంతరించు కొన్న వయసును, పరిణతిని సాధించిన మనసును- కాగి చల్లారిన పాలతో పోల్చి చెబుతారు. నిప్పు సెగకు తట్టుకొని, చక్కగా మరిగి నెమ్మదిగా చల్లారిన పాలపై మీగడ చిక్కగా పేరుకొంటుంది. అలాగే జీవితంలోని ఆటుపోట్లకు ఎదురీది, ఎన్నో అపజయాలను ఎదుర్కొని సాధించిన అమూల్యమైన అనుభవం వయసుపై దట్టంగా పేరుకొంటుంది. ఎదురుదెబ్బలు తిన్న వయసే పెద్దరికాన్ని సంతరించుకొంటుంది. దాన్ని 'గడితేరడం' అంటారు. అది అందరి విషయంలో జరగదు. కొందరినే పెద్దరికం వరిస్తుంది. తక్కినవారిని ముసలితనం ఆవరిస్తుంది. పెద్దరికం మల్లెపొదలపై ఆరేసిన పట్టుబట్ట లాంటిది. దులిపితే చాలు, పరిమళం గుప్పుమంటుంది. వారిని కదిపితే చాలు, అనుభవం అబ్బురపరుస్తుంది. మరిగి మరిగి చల్లారిన పాల మాదిరే ఏళ్ల తరబడి మనసు కోపతాపాలతో కుతకుత ఉడికి, క్రమంగా అన్నిరకాల భావోద్వేగాలు చల్లారి, ప్రశాంతంగా చిక్కబడుతుంది. జీవనయానాన్ని ముగించేలోగా వృద్ధులందరూ ఆ తరహా పరిణతిని సాధించి .తీరాలి. లేకుంటే ప్రయాణం చివరి భాగంలో చీకాకులు తప్పవు. మరగకాగిన పాలకు మజ్జిగచుక్క తోడయితే అది కమ్మని పెరుగవుతుంది. ఉప్పురాయి తగిలిస్తే విరిగిపోతాయి. ఈ నిజాలు తెలుసుకుని ముందుకు సాగితే జీవితం ఆనంతమయంగా సాగుతుంది.

## మాటల మాంత్రికుడు డి.వి.నరసరాజు

ఆగస్టు 28...డి.వి.నరసరాజు వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన రచనతో ఎన్నో మరపురాని చిత్రాలను అందించిన ప్రసిద్ధ రచయిత డి.వి. నరసరాజు. సినీ కథ, సంభాషణల రచయితగా సుప్రసిద్ధులు. ఆయన రచించిన సినిమాలలో హాస్యరసం తొణికిస లాడుతూ ప్రేక్షకుల్ని నవ్వించింది. తెలుగు పలుకుబడిని ఉపయోగించడంలో నరసరాజు అందెవేసిన చేయి. జన సామాన్య వాడుక లోని పదాలతోనే వాడి హాస్యం వ్యంగ్యం పండించిన కృషీవలుడు డి.వి.నరసరాజు. ఆయన మౌలికంగా నాటక రంగం తెలుగు పలుకు బడిని ఉపయోగించడంలో అందెవేసిన చేయి.

డి.వి. నరసరాజుగా ప్రసిద్ధుడైన దాట్ల వెంకట నరసరాజు (జూలై 15, 1920 – ఆగష్టు 28, 2006) రంగస్థల, సినిమా నటుడు, రచయిత, దర్శకుడు.1920 జూలై 15న గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మండలంలోని తాళ్లూరులో జన్మించాడు. ఆయన హేతువాది.

నరసరాజు గుంటూరులోని హిందూ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని, హిందూ కళాశాలలో ఇంటర్ తర్వాత మద్రాసు లయోలా కళాశాల నుండి బి.ఏ పూర్తి చేశాడు. ఇప్పుడు విజయవాడలో కలసి పోయిన ముత్యాలంపాడు గ్రామంలో తొలి గ్రాడ్యుయేట్ దాట్ల వెంకట నరసరాజు. నాటక రచయితగా జీవితాన్ని ప్రారంభించాడు. సినిమాల లోకి రాకముందు నాటక రచయితగా పేరు తెచ్చు కున్నాడు. అంతర్వాణి, ఈ ఇల్లు అమ్మ బడును, వాపసు లాంటి సూపర్ హిట్ నాటకాలు రాశాడు. ఈనాడు పత్రికలో కొంతకాలం పనిచేశాడు. మొదటి నుంచి సృజనాత్మక కళల మీదే నరసరాజు దృష్టి.

1951లో పాతాళభైరవి సినిమా వందరోజుల ఉత్సవం సందర్భంగా ప్రదర్శించ బడిన నరసరాజు నాటకం "నాటకం" చూసాడు దర్శకుడు కె.వి.రెడ్డి. ఆయన ప్రతిభ చూసిన దిగ్దర్శకులు కేవీ రెడ్డి తన 'పెద్ద మనుషులు' చిత్రం ద్వారా నరసరాజును చిత్రసీమకు పరిచయం చేశారు. అలా నరసరాజు 1954లో పెద్ద మనుషులు సినిమాతో రచయితగా సినీరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమా విజయవంతం కావడంతో సినీ రచయితగా స్థిరపడ్డాడు. దొంగ రాముడు మూవీకి రచయితగా డి.వి.నరసరాజునే తీసుకున్నారు. గుండమ్మ కథకు మాటలు రాశాడు. రాముడు భీముడును సూపర్ డూపర్ హిట్ కొట్టించాడు.

నరసరాజుతో ఎన్టీఆర్‌కు ఎక్కువ సాన్నిహిత్యం ఉండేది. తన స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన సాంఘిక చిత్రాలకు ఎక్కువగా నరసరాజుకే స్క్రిప్ట్ బాధ్యతలు అప్పగించేవారు ఎన్టీఆర్. అలా రూపుదిద్దుకున్న చిత్రాల్లో కోడలు దిద్దిన కాపురం ఒకటి. బడి పంతులు డైలాగ్స్ కోసం డబ్బులు తీసుకున్న ఆత్రేయ రాయని స్థితిలో చివరకు నరసరాజు పూర్తి చేయాల్సి వచ్చింది. యన్టీఆర్ హీరోగా రూపొందిన "నాదీ ఆడజన్మే, సి.ఐ.డి., తిక్క శంకరయ్య, బడి పంతులు, వాడే-వీడు, మగాడు, యమగోల, కేడీ నంబర్ వన్, యుగంధర్ లాంటి చిత్రాలలో ఆయన చిరకాలం గుర్తుండేలా రచనలు చేశారు. అక్కినేని హీరోగా రూపొందిన మూగనోము, గృహలక్ష్మి, జై జవాన్, ఇద్దరు అమ్మాయిలు, శ్రీరంగనీతులు, రావుగారిల్లు చిత్రాలకు నరసరాజు రచన చేశాడు. చిత్రపు నారాయణ మూర్తి తీవ్రమైన కష్టాల్లో ఉన్న పరిస్థితి చూసి సాధారణంగా పౌరాణికాలు పెద్దగా అంగీకరించని నరసరాజు భక్త ప్రహ్లాదకు పని చేశారు. రంగుల రాట్నం, రాజ మకుటం లాంటి సినిమాలు ఆయన ఖాతాలోకే వస్తాయి. యమగోల చిత్రంలో చాలా పొలిటికల్ డైలాగులు పేల్చి నరసరాజు జనంతో ఈలలు కొట్టించు కున్నారు. ఎమర్జన్సీ మీద కాంగ్రెస్ పార్టీ మీద చాలా సెటైర్లు రాయగా, తెర మీద చెప్పేది ఎన్టీఆర్ కావడంతో ఆ డైలాగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నాటకం' అనే నాటకంతో రంగస్థలం మీద సంచలనం సృష్టించిన డి.వి.నరసరాజు తెర మీద కూడా రెండు సినిమాల్లో నటించారు. ఒక సినిమాకు దర్శకత్వం వహించాడు.

అలా నరసరాజు 92కు పైగా సినిమాలకు కథను, మాటలను సమకూర్చాడు. ఆయన దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలలో కారు దిద్దిన కాపురం ఒకటి. వి.వి. సత్య నారాయణ తొలి చిత్రం చెవిలో పువ్వులో నరసరాజు హీరోయిన్ సీత తాతగా నటించారు. మనసు-మమత చిత్రంలోనూ ఓ కీలక పాత్ర పోషించారు నరసరాజు. ఈయన చివరి సినిమా 2006 లో విడుదలైన మాయా బజార్. ఆయన 2006 ఆగష్టు 28న హైదరా బాదులో మరణించాడు.

## శ్రీ లక్ష్మి గణపతి యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ కు సన్మానం



**చిగురుమామిడి 27 (ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ డ్రైవర్ గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఇందుర్తి గ్రామ వాసి నాము ఐలయ్య ను శ్రీ లక్ష్మి గణపతి యూత్ ఆధ్వర్యంలో మంగళవారం వారి స్వగృహంలో యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తూ ఇలాంటి అవార్డులు మారిని పొందాలని యువకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమములో యూత్ సభ్యులు నడిగొట్టు కిరణ్, అనగోని శ్రీనివాస్, సంతోష్, భీమర సతీష్, తాళ్ళ వంశీకృష్ణ, సంధవేని రాకేష్ పాల్గొన్నారు.

## కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**కోరుట్ల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పిల్లలు ప్రదర్శించిన కోలాటం, శ్రీకృష్ణుని పాటలపై చేసిన నృత్యాలు, యశోద వెన్నచిలికే విధానం, చిన్నికృష్ణులు ఉట్టి కొట్టే విధానం ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషధారణ పలువురిని ఆకర్షించాయి. పాఠశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో వెల్లివిరిసింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ సనాతన ధర్మంలో భాగం గా పండగలను పిల్లలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాంధీ మెడికల్ కాలేజీలో బోనాల జాతర



**సికింద్రాబాద్ ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** గాంధీ మెడికల్ కాలేజీలో మంగళవారం అమ్మవారి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. కాలేజీ భవనం నుంచి గాంధీ ఆసుపత్రి ఆవరణలోని బంగారు మైసమ్మ ఆలయం వరకు మహిళా సిబ్బంది నెత్తిన బోనాలు ఎత్తుకొని డప్పు, చప్పుళ్ళ మద్య ఊరేగింపు నిర్వహించారు. శ్రీమైసమ్మ వారికి సంప్రదాయనుసారంగా బోనాలు సమర్పించి, మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఎస్సెస్సీ సెక్యూరిటీ, శానిటేషన్ కాంట్రాక్ట్ మేనేజర్ పరశురామ్, టీఎన్జీవో గాంధీ యూనిట్ సెక్రటరీ లక్ష్మన్ రావు, మెడికల్ ఆండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షులు సారంగపాణి, రమేశ్, ఆనంద్, ఉమామహేశ్వర్, సుబ్బారావు, సెక్యూరిటీ, శానిటేషన్, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు

## చిన్నారిపై కుక్కల దాడి



జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు): బతికె పల్లి గ్రామంలో ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై కుక్కలు దాడి చేసిన ఘటన జగిత్యాల జిల్లా బత్కపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బతికె పల్లి గ్రామంలో పదకొండు నెలల చిన్నారి అనుష్క ఇంటి ముందు ఆడుకుం టుండగా వీధి కుక్కలు దాడి చేసి గాయ పర్చడంతో ఇది గమనించిన గ్రామస్తులు శునకాల తరిమికొట్టడంతో పారిపోయాయి. దీంతో చిన్నారికి పెను ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించి బాలికకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు



**జమ్మికుంట ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** భారతీయ జనతా పార్టీ ప్రతీ కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ శిశుమందిర్ నందు బీజేపీ మండల అధ్యక్షుడు రాముల కుమార్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యసాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు మాట్లాడుతూ.... ప్రతీ ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, సభ్యత్వ నమోదు చేయడం కార్యకర్త తన హక్కు గా భావించాలని తెలియజేశారు. ఇప్పుడు సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలు ఆరు సంవత్సరాల వరకు మళ్లీ సభ్యత్వం తీసుకోవలసిన అవసరం లేదు అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల కన్వీనర్ ముప్పు మహేష్, కో కన్వనర్ లు పంజల రాజేష్, కొన్ని ప్రవీణ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాసిరెడ్డి విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరిపెల్లి కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్, కార్యదర్శులు పంజాల లక్ష్మి, కంకణాలు స్వామి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు బైరెడ్డి సంపత్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు నరెడ్ల చైతన్య రెడ్డి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శులు దేవ గౌడ, చిరంజీవి మరియ మండల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**ధర్మపురి ఆగస్ట్ 27 (ప్రజామంటలు):** సనాతత సాంప్రదాయాల సిరియైన ధర్మపురి క్షేత్రంలో శ్రీకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు సంప్రదాయం రీతిలో ఘనంగా జరిగాయి. జగద్రక్షకుడైన శ్రీకృష్ణునికి స్వాగతోపచారాలు చేయడం తొమ్మిది రోజుల వేడుకలుగా ఆచరించడం పరిపాటి. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రావణమాసం బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. యోగీశ్వరుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్త శ్రీకృష్ణునికి శ్రావణ కృష్ణ పక్ష ప్రతిపద నుండి గర్భ నవరాత్రులు నిర్వహించడం కొన్న చోట్ల పరిపాటిగా మారింది. ధర్మపురి క్షేత్రంలో శతాబ్దాల కాలం నుండే పణతుల అన్నదాన సత్రం నిర్వ హించ బడుతున్నది. క్రీ.శ. 1350 ప్రాంతంలో రామ గిరి దుర్గాధిపతి గురజాల ముప్ప భూపతి మంత్రి కేసన ధర్మపురిలో అన్నసత్రం ప్రారంభించారని మడికి సింగన పద్మపురాణం 10 అశ్వాసం 40వ పద్యం ద్వారా తెలుస్తున్నది. ఇది బ్రాహ్మణ అన్న సత్రం. సత్రం యజమానియైన పణతుల నారాయణ క్రీ.శ. 1808 లో నేటి ఉగ్ర నరసింహాలయ నిర్మాణం గావించారు. పణతుల వారి సత్రం గత కాలంలో వేద, వేదాంగాగమాది శాస్త్రాలు, సంస్కృతాధ్యయనాలు చేసేందుకు ధర్మపురిలో ఉన్న, సంచారార్థం విచ్చేసిన విప్రులకు కొందరికి వసతి, అందరికీ రెండు పూటలా భోజన సౌకర్యాలు కల్పిస్తూ వచ్చింది. పణతుల వంశకుల ఆధ్వర్యంలో, అన్నదమ్ముల వంతుల వారిగా, నేటికి అన్నసత్రం కొనసాగుతూ, ఉచిత రీతిన విప్రులకు భోజనం పెడుతున్నారు. ఈ సత్రంలో శ్రీకృష్ణ గర్భ నవరాత్రి నిర్వహణ నేటికీ కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో పణతుల పణతుల గృహంలో వెంకట రమణ శర్మ, గృహంలో, వెంకట రమణ శర్మ, శంకర శర్మ, గుండయ్య శర్మ, శ్రీధర్, దీక్షిత్ మార్గదర్శకత్వంలో, పాడ్యమి నుండి వారం రోజులుగా నిర్వహించిన నవరాత్రి వేడుకలకు వేద పండితుల మంత్ర జాగరణతో ముగింపు, కృష్ణ జన్మాష్టమి సంబంధ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### దేవస్థానంలో కృష్ణాష్టమి:

ధర్మపురి క్షేత్రంలోని దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైష్ణవ సాంప్రదాయం ప్రకారం నిర్వహించారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం అష్టమితో కూడిన రోహిణి నక్షత్రయుక్త మంగళవారం కృష్ణాష్టమి పర్వదిన సందర్భంగా గోపాలునికి షోడశోపచార పూజలు, అభిషేకాలు, ధూపదీప నివేదనాదులు, నక్షత్ర, కుంభాది హారతులతో కూడిన ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించ నున్నారు. అలాగే శ్రీకృష్ణుని జన్మదినానంతర వేడుకలలో భాగంగా, వైష్ణవ సాంప్రదాయ రీతిలో బుధ వారం సాయంత్రం ఉట్ల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈఓ శ్రీనివాస్ దర్శకత్వంలో అర్చకులు, సిబ్బంది ఇసుక స్థంభం వద్ద ఆదివారం సాయంత్రం దేవస్థానం ఆధ్వర్యంలో పాలు, పెరుగు, పండ్లు, కాయలు, మొక్కజొన్న కంకులను ఉట్లలో ఉంచి, ఉట్లను ప్రాచీన ఆచారం ప్రకారం కొట్టి పండగ జరిపేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు.

## కల్వల ప్రాజెక్టు మరమ్మత్తులు పూర్తి చేసే భాధ్యత మాదే

### హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు



- రాజకీయ కోణంలో కాకుండా రైతుల గురించి ఆలోచిస్తాం.
- రైతులకు న్యాయం చేసేలా కృషీ చేస్తా.
- ఆందోళన వద్దు-ఆదుకునే భాధ్యత నాది.

**జమ్మికుంట ఆగస్ట్ 27 (ప్రజామంటలు):** కల్వల ప్రాజక్టు కింద ఉన్న రైతులకు న్యాయం జరిగేలా, త్వరలోనే నిర్మాణ పనులు జరిగేలా చూస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ కోణంలో కాకుండా రైతులకు ఉపయోగపడే ప్రాజక్టుపరంగా మరమ్మత్తు పనులు పూర్తి చేస్తామని, రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని అన్నారు.భారీ వర్షాలకు, వరదలకు ప్రాజెక్టు డ్యామేజ్ అయినప్పుడు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వం వారు అప్పుడే మరమ్మత్తులు చేపట్టి ఉంటే ఇప్పటికీ కల్వల ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఉపయోగపడేదని అన్నారు.ప్రాజక్టు కింద రైతులు, ఇతర జీవనవిధానం పై ఆధారపడి బ్రతికే వారు ఎవరు అధైర్యపడొద్దని సంభందిత అధికారులతో మాట్లాడి ప్రాజక్టు సందర్శించి, మరమ్మత్తు పనులు పూర్తి చేస్తానని అన్నారు. రానున్న రెండు,మూడు రోజుల్లో ప్రాజెక్ట్ సందర్శించి పూర్తి వివరాలు అధికారుల ద్వారా అంచనావేసి మరమ్మత్తులు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## గల్ఫ్ పేరిట గాలిలో కలిసిన మరో కార్మికుడు



**హైదారాబాద్ ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** ఆత్మా నగర్ గ్రామానికి చెందిన వేములవాడ రాజు అనే యువకుడు మొదట దుబాయ్ వెళ్లి కంపెనీ సరియైన జీతము ఇవ్వకపోవడం వలన తిరిగి స్వదేశానికి వచ్చి అప్పులు పెరిగిపోవడం వలన మళ్లీ తిరిగి దువా కత్తర్ వెళ్లి అక్కడ పనిచేస్తుండగా ఆరోగ్యం సహకరించకపోవడం వలన తిరిగి తన గ్రామమైన ఆత్మానగర్ రావడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల వలన 15 రోజుల క్రితం అప్పులు పెరిగిపోవడం వలన ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన చాలా విచారకరం గల్ఫ్ కార్మికుడు వేములవాడ రాజు కు ఒక కొడుకు రేశ్వంత్ కూతురు రిషిత నాలుగు సంవత్సరాల పాప వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఉన్నారు ప్రభుత్వము గల్ఫ్ కార్మికుని కుటుంబాన్ని ఆదుకొని మృతదన ఆర్థిక సాయం అందించాలని ప్రవాస మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వము గల్ఫ్ బోర్డు ఏర్పాటుచేసి ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఐదు కోట్ల వార్షిక సహాయనిధి కేటాయించాలని ప్రవాస భారతీయ భీమా యోజన పథకం లో సహజ మరణం కూడా చేర్చి పదిలక్షల విలువైన ప్రమాద బీమా గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు అందే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రవాసమిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షుడు బత్తిని రాజా గౌడ్ కోరారు.

## గన్మెన్ తల్లి అంత్యక్రియల్లో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్





**భీమదేవరపల్లి ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామానికి చెందిన ముష్క లచ్చవ్వ అనారోగ్య కారణాలతో మృతిచెందగా, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆమె అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆమె కుమారులు ఇద్దరు రవి, రజనీకాంత్ ఇద్దరు పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్నారు. కాగా రవి గన్ మెన్ గా గత కొంతకాలంగా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ దగ్గర పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆమె మృతదేహానికి నివాళులర్పించి, కుమారులైన రవి, రజనీకాంత్ లను ఓదార్చారు. అనంతరం లచ్చమ్మ అంత్యక్రియలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### కోరుట్ల ఎస్సై సంగమల్ల శ్రీకాంత్



**కోరుట్ల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎస్సై సంగమల్ల శ్రీకాంత్ కోరారు. ఎస్ఐ శ్రీకాంత్ బదిలీపై కోరుట్ల వచ్చి విధులు నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎస్సైని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి మిఠాయిని తినిపించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంతో పాటు మండలాలలోని ఆయా గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే సమాచారం అందించాలని, అటువంటి వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. యువత చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, గంధం గంగాధర్ ,మాజీ కౌన్సిలర్ నన్నపనేని సేనాపతి రాజు, ఉయ్యాల నరసయ్య, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, భూపెల్లి నగేష్, సామల వేణుగోపాల్, మేకల మహేష్,పోట్ట సురేందర్, పసుల చిన్నయ్య, పసుల విక్రం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ కంకణం అవార్డు గ్రహీత
## మొగిలిపాలెం రాంబాబుకు ఘన సన్మానం
### హాజరైన మాజీ ఈవో నిమ్మ సుదర్శన్ రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండలో ముఖ్య అర్చకులుగా పనిచేస్తున్న మొగిలిపాలెం రాంబాబు ఇటీవల హైదరాబాదులో తెలుగు జాతీయ అకాడమీ వారిచే స్వర్ణ కంకణం బిరుదు అందుకున్న సందర్భంగా మాజీ ఈవో నిమ్మ సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. 2004 లో ప్రప్రథమంగా శ్రీ వీరభద్ర నక్షత్ర దీక్షలు, మాల కార్యక్రమాన్ని అప్పటి ఈవోగా పనిచేసిన నిమ్మ సుదర్శన్ రెడ్డి ప్రోత్సాహంతో ఘనంగా ప్రారంభించారు. మొదటిసారిగా నక్షత్ర దీక్షలు ప్రారంభించిన సందర్భంగా జంపాల రాజేందర్, నిడిగొండ సత్యనారాయణ, మొగిలిపాలెం రాంబాబు, గుండ్ల శ్రీకాంత్ ముక్తకంఠంతో ఒకే తాటిపై ఉండి, అప్పటినుండి ఇప్పటివరకు నిర్విరామంగా కొనసాగుతున్న సందర్భంగా గురుస్వామి రాంబాబుకు శాలువాతో సన్మానం చేయడం ఆ వీరభద్రుని కృపాకటాక్షాలేనని మాజీ ఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి వెంకటరమణారెడ్డి, దస్తరి రాజు, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కవిత కడిగిన ముత్యంలా బయటికి వచ్చింది
### సంబరాల్లో బిఆర్ఎస్ భీమదేవరపల్లి శ్రేణులు



**భీమదేవరపల్లి ఆగస్ట్ 27 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి రిమాండ్ లో ఐదు నెలల ఉంచిన అనంతరం బెయిల్ రావడంతో భీమదేవరపల్లి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ముల్కనూర్ పట్టణ అధ్యక్షులు శనిగరం సదానందం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూం. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు, జైలుకు పోవడం కొత్త కాదని, ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ పార్టీ ఔన్నత్యాన్ని తగ్గించలేరని అన్నారు. కుట్ర పూరితంగా కవితను జైలుకు పంపినప్పటికీ చివరికి న్యాయమే గెలుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ అని అన్నారు. దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. రానున్న రోజుల్లో కేసీఆర్ ఆధ్వర్యంలో ముందుకు సాగుతామని అన్నారు. ఇకపై వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని అన్నారు.

## కోరుట్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**కోరుట్ల ఆగస్ట్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్, 320జి గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర రావుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో "ఉచిత నేత్ర వైద్య శిబిరం" నిర్వహించడం జరిగింది. ఇట్టి ఉచిత నేత్ర వైద్య శిబిరానికి ఏంబేరి సత్యనారాయణ కోరుట్ల కాంగ్రెస్ నాయకులు (30 వ వార్డు) సహకారం చేయడం జరిగింది. కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి యందు ఉచితంగా నిర్వహించబడే మోతే బిందు కంటి ఆపరేషన్ కొరకు డాక్టర్ ప్రభాకర్ గారిచే 100 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 45 మంది ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగింది. వీరిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీతారాణి, కోశాధికారి మంచాల రోజారమణి, జోన్ చైర్మన్ ఆడెపు కమల, అల్లాడి శోభ, జిల్లా నాయకులు, గుంటుక చంద్ర ప్రకాష్ , అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, మంచాల జగన్,శ్రీగద్దె నరేందర్ , పొలాస రవీందర్, కుందారపు ప్రేమలత, కొత్త లౌక్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై రాజకీయ కక్షలతో కేసులు ?
### మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు



**వేలేర్ ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు సుప్రీం కోర్ట్ బెయిల్ మంజూరు చేయడం సంతోషకరము, కొన్ని రాజకీయ పార్టీలు కక్ష సాధింపు చర్యలో భాగంగా కల్వకుంట్ల కవిత గారిని లిక్కర్ స్కాం లో ఇరికించారు. వాళ్ళ కుట్రలను మరియు ఈ.డి., సిబిఐ కుట్రలను పటాపంచలూ చేస్తూ సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కల్వకుంట్ల కవిత 165 రోజులు తీహార్ జైలులో ఉండి కడిగిన ముత్యంలా బయటికి వచ్చింది. ఈ తీర్పు కొన్ని రాజకీయా పార్టీలకు చెంప పెట్టు. ఇప్పటికి ఐనా అవాకులు, చవాకులు మాట్లాడడం సరికాదు అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మరిచే నర్సింహా రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ పూర్తి అయిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మున్సిపల్ చైర్ పర్సన్




**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ హై స్కూల్) లో 1 కోటి 64 లక్షలతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తి కాగా మంగళవారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ .అనంతరం పాఠశాల ఆవరణ లో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గొలి శ్రీనివాస్, కమిషనర్ సమ్మయ్య, స్థానిక కౌన్సిలర్ చుక్కా నవీన్, డీఈవో జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్ర కళ, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ మైధం సుజాత, కౌన్సిలర్ లు కుసారి అనిల్, పిట్ట ధర్మరాజు, కొలగాని ప్రేమలత సత్యం, పంబాల రాం కుమార్, పిఆర్ టియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నాయకులు అహమ్మద్, ప్రభాథ్ సింగ్ ఠాగూర్, పోతూనుక మహేష్, లవంగ శ్రీనివాస్, ప్రవీణ్ రావు, సంకె మహేష్, పూర్వ విద్యార్థులు టివి సత్యం, రమణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



**గొల్లపల్లి ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** గొల్లపెల్లి మండల కేంద్రంలో లొ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా యాదవ సంఘం అద్వర్యం లొ సంఘ భవనం వద్ద నుండి ఒగ్గు కళాకారులతో డప్పు చప్పులతో బస్సుస్టాండ్ వరకు కృష్ణుని విగ్రహం తొ శొబాయాత్ర నిర్వహించి ఉట్టి కోట్టారు ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు సంంద వేణి గంగయ్య ,ప్రధాన కార్యదర్శి కొల వెంకటేష్, కాల్వ కొమురయ్య, మాజీ వైస్ ఎంపీపీ అవుల సత్యం, ఆవుల లచ్చయ్య, మారం రాజశేఖర్, కచ్చు కొమురయ్య, ఆవుల రాజన్న, యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం హర్షణీయం
### మాజీ మంత్రి జి.రాజేశం గౌడ్



**హైదారాబాద్ ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** రాజకీయ దురుద్దేశంతో ఢిల్లి మద్యం కేసులో అన్యాయంగా ఇరికించి, అరెస్ట్ చేసిన భారాస నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం ఎంతో హర్షనీయమని మాజీ మంత్రి ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ గుడిసెల రాజేశం గౌడ్ అన్నారు. ఈ కేసులో బలం లేదని, రాజకీయాల కొరకు, తెలంగాణలో భారాస ను ఎదుర్కొనలేక, బీజేపీ దొంగచాటుగా దెబ్బతీయాలని ఎమ్మెల్సీ కవితకు కేసులో ముద్దాయిని చేసి, ఆధారాలు లేకున్నా అరెస్ట్ చేసి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేశారని ఆయన విమర్శించారు.

## కోరుట్లలో వైద్య శిబిరం



**కోరుట్ల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** కోరుట్ల పట్టణంలోని 23 వార్డ్ ఎస్కాని గుట్టలో వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వార్డ్ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, షుగర్ రక్తపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ ఇంటి ఆవరణలో నీళ్ళు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమ్య, సూపర్వైజర్ ధనుంజయ్, భూషణ్, ఏఎన్ఎం నాగరాణి, బాలమణి, ఆశ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాలపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయం
### పలువురు పట్టణ నేతలకు సన్మానం
### కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్

**కోరుట్ల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** చెరువులు కుంటలు బఫార్ జోన్ లతో పాటు శిఖం ఎఫ్ టి ఎల్ కాల్వలు రోడ్లు దేవాలయ పురావస్తు వక్స్ భూములు వాగు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల కబ్జాదారులపై ఉక్కుపాదం మోపె హైడ్రా చట్టం అభినందనీయమని దాన్ని కోరుట్లలో కూడా అమలు చేయాలని తీర్మానించినట్లు కోరుట్ల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు చెన్న విశ్వనాథం, పేట భాస్కర్ లు తెలిపారు. కోరుట్లలోని సి ప్రభాకర్ గ్రంథాలయంలో జరిగిన ఫోరమ్ సమావేశంలో పట్టణానికి చెందిన పలు అంశాలపై చర్చించారు, భూ కబ్జాలపై అధికారులకు పిర్యాదులు చేయాలని స్థానిక ఎం పి, ఎమ్మెల్యే, అధికార పార్టీ ఇంచార్జీ లను కలిసి హైడ్రా చట్టం కోరుట్లలో అమలు జరిగేలా చూడాలని కోరనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా పట్టణానికి చెందిన పలువురు నేతలు వివిధ సంఘాల్లో రాష్ట్ర జిల్లా స్థాయిలో ఎదిగినందుకు గాను డాక్టరేట్, జాతీయ సేవ రత్న అవార్డు పొందిన పేట భాస్కర్, జగిత్యాల మున్నురుకాపు సంఘం జిల్లా నూతన అధ్యక్షులు చెదలు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారు శంకర్ లను ఫోరమ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో ఫోరమ్ నాయకులు రాశకొండ పెద్ద దేవయ్య, రాడం అశోక్, షాహేద్ మహ్మద్ షేక్, సుతారి రాములు, రాస భూమయ్య, ఆలీ నవాబ్, రామిల్ల రాంబాబు, తిరుపతి నాయక్, ఇట్యాల రాజేందర్, నాగేశ్వరరెడ్డి, గణేష్, బుచ్చిరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు



భీమదేవరపల్లి భీమేశ్వరాలయం వద్ద గల హనుమాన్ విగ్రహానికి రేకుల షెడ్డు నిర్మాణం చేసిన శనిగరపు ఐలయ్యకు, భీమదేవరపల్లి గ్రామం తరపున హనుమాన్ భక్తులు, ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డ్రగ్స్ అలవాటుతో మీ జీవితాలు నాశనం అవుతాయి.

**హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్. జీ**
**సైబర్ మోసాలపై మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించండి**
**మంచి భవిష్యత్తు కొరకు మంచి మార్గాన్ని ఎంచుకోండి**

**జమ్మికుంట ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** విద్యార్థి దశ నుండే కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సమయంలోనే మీరు తీసుకునే నిర్ణయం మీ జీవితాలను మలుపు తిప్పుతుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో డ్రగ్స్, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్క యువకుడు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని మీరు వేసే అడుగు మీ జీవితాన్ని మార్పు చేస్తుందని ఇది గమనించి బంగారు భవిష్యత్తు కొరకు మంచి పునాది



నిర్మించుకొని జీవితంలో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ మనిషిని మృగాన్ని చేస్తాయని మొదట హాయిగానే ఉంటుందని ఆ తర్వాతే పతనం ప్రారంభమవుతుందని డ్రగ్స్ కు బానిస అయితే మీరు నాశనం అవడమే కాకుండా మీ కుటుంబాన్ని కూడా నాశనం చేసినవారు అవుతారని ఏసీపి విద్యార్థులకు తెలిపారు. సమాజంలో రోజు రోజుకు జరుగుతున్న సైబర్ మోసాలను మీరు చూస్తున్నారు అని సైబర్ కేటుగాళ్లకు మహా మేధావులే బలైపోతున్నారని అలాంటిది కేవలం వ్యవసాయ మీద ఆధారపడి జీవించే ఒక రైతు మోసపోవడం పెద్ద సమస్య కాదని ఆయన అన్నారు. మీరంతా కూడా రైతు నేపథ్యం ఉన్న కుటుంబం నుంచే వచ్చిన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని మీరందరూ కూడా మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాల పట్ల జరుగుతున్న మోసాలను వివరించి చెప్పాలని వారికి సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంటు అకౌంట్ ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలను బ్యాంకు అకౌంట్ ద్వారా అందచేస్తారని వారి ఖాతాలో డబ్బు జమ కాగానే కేటుగాళు వల పన్నుతారని రైతును మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తారని వాటికి మీ తల్లిదండ్రులు ఎలాంటి సమాధానం ఇవ్వకుండా మీరు జాగ్రత్తగా చూసుకోవాలని వారికి తెలిపారు. ముఖ్యంగా మనిషి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగం అయిపోయిందని




దానిని మంచికి వినియోగించుకుంటే నష్టం లేదని అనవసరమైన యాప్స్ డౌన్లోడ్ చేసుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇప్పటికే ఎంతోమంది ఆన్లైన్ గేమింగ్ ద్వారా లక్షల రూపాయలు అప్పులు చేసి ప్రాణాలు తీసుకున్నా ఘటనలు మనం ప్రతిరోజు చూస్తున్నామని మీరు కూడా అలాంటి వాటి ఉచ్చులో పడకూడదని వారికి తెలిపారు. మీ నడవడిక మంచిగా ఉంటే మీ కుటుంబ బాగుంటుందని మీపై నమ్మకం పెట్టుకున్న మీ తల్లిదండ్రులను ఎలా రక్షించుకుంటారో అది మీ మీదనే ఆధారపడి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ వర గంటి రవి ఎస్సై టి వివేక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు చాణిక్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దబ్బేట రవీందర్ పలువురు పోలీస్ సిబ్బంది సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా గోపూజ



**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజా మంటలు) :** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మంగళవారం సాయంత్రం బ్రాహ్మణ వీధి హరిహరాలయం ఆవరణలో గోపూజ నిర్వహించి గోగ్రసం తినిపించారు. ఈ సందర్భంగా గో ప్రదక్షిణ చేసి గోవుకు నమస్కరించారు.

## ఆర్యవైశ్య సంఘంకు ఏకగ్రీవంగా ఎన్నికై మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన ఊటూరి నవీన్



**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజా మంటలు) :** పట్టణములోని ఆర్య వైశ్య సంఘం ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఊటూరు నవీన్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ నీ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ కి శుభా కాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే. వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బొడ్ల జగదీష్, ఎర్రవెల్లి సురేష్, పల్లెర్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**భీమదేవరపల్లి ఆగస్టు 27 (ప్రజామంటలు) :** మండలంలోని ముత్తారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ వెటర్నరీ సిబ్బంది ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవులు, గేదెలకు వివిధ వ్యాధులకు టీకాలు ఇచ్చారు. వివిధ రకాల వ్యాధుల పట్ల పశుపోషకులకు అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో టెక్నీషియన్ శంకర్, రవి, సత్యం, సతీష్, అజయ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో ఓపెన్ జిమ్ కు భూమి పూజ



**చిగురుమామిడి ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్ కు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఓపెన్ జిమ్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఓపెన్ జిమ్ లను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 9 గ్రామాలకు ఒక్కో గ్రామానికి ఓపెన్ జిమ్ నిర్మాణం కోసం 5లక్షల రూపాయలను మంత్రి పొన్నం ప్రభాకర్ మంజూరు చేసినట్లు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందుర్తి స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో బండ రాజశేఖర్, ఇందుర్తి గ్రామ కార్యదర్శి ఇనుకొండ వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపూల నరేందర్ పటేల్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, స్పోర్ట్స్ అథారిటీ కమిటీ వెన్న రాజు, మహేందర్, డాక్టర్ రాజేందర్, చింతపూల సాయన్న, బుర్ర లక్ష్మణ్, రాజయ్య, మాజీవార్డు సభ్యులు అందే సురేష్, చెల్పూరి విష్ణుమాచారి, సంపత్ కుమార్, ఓగులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎంర్ర అనిల్, బొడ్డు ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీ, పరశురాములు, సురేష్, మామిడాల రాజశేఖర్, గంగిపెల్లి సురేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఓల్డ్ హై స్కూల్ మౌలిక వసతులు పూర్తయిన అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ,మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజా మంటలు) :** పట్టణములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ హై స్కూల్) లో 1 కోటి 64 లక్షలతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తి కాగా ఈరోజు ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ..మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్షణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ సమ్మయ్య, స్థానిక కౌన్సిలర్ చుక్కా నవీన్,డీఈవో జగన్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ చంద్ర కళ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మైధం సుజాత,కౌన్సిలర్లుఅనంతరం పాఠశాల ఆవరణ లో నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 1 కోటి 64 లక్షలతో తరగతి గదులు,డైనింగ్ హాల్,మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు త్వరిత గతిన పూర్తి చేసిన కాంట్రాక్టర్ కు అభినందనలు...రాజకీయాల్లోకి రాకముందు గతంలో సైతం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి అనేక సేవా కార్యక్రమాలు చేయటం జరిగింది.జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ కు రాష్ట్ర స్థాయిలో ప్రాధాన్యత ,ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎస్ కె ఎన్ ఆర్ మహిళ డిగ్రీ కళాశాల గ్రాంట్ కింద 5 కోట్లు మంజూరు అయ్యాయి..తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.అమృత్ పథకం లో భాగంగా జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ప్రతి పాఠశాల లో నీటి సౌకర్యం కల్పిస్తాం..2 వేల కోట్ల తో అమ్మ ఆదర్శ పాఠశాల పథకానికి నిదులు కేటాయించడం జరిగింది.జగిత్యాల నియోజకవర్గం లో 50 పాఠశాలల వరకు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు కేటాయించడం జరిగింద అన్నారు.ఈ కార్యక్రమంలో కుసారి అనిల్,పిట్ట ధర్మరాజు ,కొలగని ప్రేమలత సత్యం,పంబాల రాం పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,నాయకులు అహమ్మద్, ప్రభాథ్ సింగ్ ఠాగూర్,పోతూనుక మహేష్,లవంగ శ్రీనివాస్,ప్రవీణ్ రావు, సంకె మహేష్,పూర్వ విద్యార్థులు టివిసత్యం ,రమణ,ఉపాధ్యాయులు విద్యార్థులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









## మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి ఆగస్టు 27 (ప్రజా మంటలు) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కొన్ని అనారోగ్య కారణాల వల్ల ఎలకంటి లింగమూర్తి మృతి చెందగా ఈరోజు మూతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా తోడుగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పాకా రమేష్ . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడిశాల రాజయ్య గౌడ్ శనిగరపు వెంకటేష్ వీణవంక రమేష్ చారి. నాగరాజు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు





## జగిత్యాల పురపాలక సంఘం ఆగస్టు-2024 మాస సర్వసభ్య సమావేశం

**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మన్ అధ్యక్షతన ఆగస్టు -2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ..... జగిత్యాల పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ, జగిత్యాల పట్టణములో రాబోవు వినాయక పండుగ మరియు నిమజ్జనమును పురస్కరించుకొని జగిత్యాల పట్టణములో వివిధ రోడ్లలో ఏర్పడిన గుంతలను క్వారీ డస్ట్, మొరంతో పూడ్చుట మరియు నిమజ్జనం రోజున చింతకుంట చెరువు వద్ద తాత్కాలికముగా విద్యుతీకరణ, క్రేన్ మరియు భారి గేట్స్ ఏర్పాటు చేయుట మరియు చింతకుంట చెరువు లోని గుర్రపు డెక్కను తొలగించుట గజ ఈతగాల్లను మరియు నాటు తెప్పలు ఏర్పాటు చేయుటకు గాను రూ.28.70 లక్షలు, రాబోవు బతుకమ్మ మరియు దసరా పండుగల సందర్భముగా పట్టణములో బతుకమ్మ ఆడుకునే ప్రదేశాలలో మొరము పోయుట మరియు లైటింగ్, బ్యారికేడింగ్, జనరేటర్, సౌండ్ సిస్టం, మైక్ సెట్, టెంటు, కుర్చీలు ఏర్పాటు చేయుటకు మరియు టి,ఆర్. నగర్ యందు దసరా పండుగ నిమిత్తము స్టేజి ఏర్పాటు చేయుట మరియు శ్రీ దుర్గా మాత విగ్రహములను నిమజ్జనం చేయుటకు గాను రూ.24.00 లక్షలు,



రాబోవు "మీలాద్ ఉన్ నబి" పండుగ సందర్భముగా పట్టణములో మెయిన్ జంక్షన్ మరియు ముస్లిం గ్రేవ్ యార్డుల వద్ద లైటింగ్ అరేంజ్ మెంట్ చేయుటకు గాను రూ.0.50 లక్షలు, డిసెంబర్ మాసములో జరుగు క్రిస్ట్ మాస పండుగ సందర్భముగా పట్టణములోని వివిధ చర్చిల వద్ద సౌండ్ సిస్టం, మైక్ సెట్, టెంటు, కుర్చీలు మరియు ఇతర ఏర్పాట్లు చేయుటకు గాను రూ.5.00 లక్షలు, పట్టణ పరిదిలో త్రాగునీటి సరఫరా చేయు గోవింద్ పల్లి, టీఆర్ నగర్, శంకులపల్లి మరియు లింగం పెట్ వద్ద గల మంచినీటి బావుల వద్ద త్రాగు నీటి సరఫరాకి ఓపెన్ వెల్ సబ్ మేర్సిబుల్ మోటార్స్ కొనుగోలు చేయుటకు రూ.9.20 లక్షలు, పట్టణములో వివిధ వార్డుల యందు హై మాస్ట లైట్లు, స్ట్రీట్ లైట్లు మరియు మోతే శంకర్ ఘాట్ గ్రేవ్ యార్డు యందు చెట్టు పొదలు క్లీన్ చేయించుట, శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామీ టెంపుల్ వద్ద వసతుల ఏర్పాట్లు చేయుట, 62వ వార్షికోత్సవాల సందర్భముగా వార్డు నెం.46 లో లోక మాత పోచమ్మ తల్లి గుడి వద్ద వసతుల ఏర్పాట్లు చేయుటకు గాను రూ.20.75 లక్షలు, నూకపెల్లి అర్బన్ కాలని వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూం మరియు ఇందిరమ్మ ఇండ్లలో నివసించుటకు గాను లబ్దిదారులు వస్తున్నందున అక్కడ వారిని పారిశుద్ధ్యము మరియు నీటి సరఫరా సదుపాయాలు కల్పించుటకు గాను రూ.49.00 లక్షలు కేటాయించడము జరిగినది. ఇట్టి సమావేశములో (41) అజెండా అంశములు ప్రవేశ పెట్టగా కౌన్సిల్ ఆమోదము తెలిపినది. పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకరాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించడము జరిగినది. ఇట్టి సమావేశములో గౌరవ కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్ కె. సమ్మయ్య, మేనేజర్ ఏ. సాగర్, టి.పి.ఓ. శ్రీనివాస్, టి.పి.ఎస్. కె. ప్రవీణ్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్ తేజ, అనిల్, జె.ఏ.ఓ. గణేష్, మునిసిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎం డిజి స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ఎస్ఎం డిజి హైస్కూల్ లో మంగళవారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలతో అలరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానంతరం చిన్నారులు ఉట్టి కొడుతూ హుషారుగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.










## అతిథి మహిళా అధ్యాపకురాలి (మైక్రో బయాలజీ) కోసం దరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో మైక్రో బయాలజీ బోధించుటకు మహిళా అతిథి అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వేముల వనిత ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో మాస్టర్ డిగ్రీ మరియు అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైనవారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 29 రోజున ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలకు వచ్చి డెమోకు హాజరు కావలసిందిగా పత్రికా ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్: 8374000563 ను సంప్రదించ గలరని ఇంచార్జి ప్రిన్సిపాల్ వేముల వనిత టిజిఎస్ డబ్ల్యూఆర్ డిసి (డబ్ల్యూ) జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## మహిళా చట్టాలపై జిల్లా షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు




**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** మహిళల రక్షణకై, వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై, షీ టీం యొక్క పనితీరు గురించి జిల్లా కేంద్రం లోని బొంబాయి షాపింగ్ మాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షిటీం ఏఎస్ఐ వాలి బేగ్ మాట్లాడుతూ.... మహిళల రక్షణకై వారిపై జరుగు నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం పని చేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ వాలీబెగ్, మహిళా కానిస్టేబుల్లు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయకుంటే స్థానిక ఎన్నికల్లో గుణపాఠం

## తప్పదు అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు




**మల్లాపూర్ ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలిగేలా రాజకీయ పార్టీలకతీతంగా రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29వ తారీఖున చలో మెట్పల్లికి పిలుపునిచ్చామని అఖిలపక్షం ఆధ్వర్యంలో రైతుల మహాధర్నా కార్యక్రమానికి రైతులంతా సంఘటితమై తరలిరావాలని రైతు సంఘాల నాయకులు గురిజల రాజారెడ్డి మామిడి నారాయణరెడ్డిలు పిలుపునిచ్చారు. మొగిలిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో వారు మాట్లాడుతూ దేవుళ్ళపై ఒట్టు పెట్టి రైతులను మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని మండిపడ్డారు. పంట చేతికందే సమయం వచ్చినా ఇప్పటివరకు పెట్టుబడి సహాయం ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు సన్న వడ్లు దొడ్డు వడ్లు అని కాకుండా అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం సన్నరకం వడ్లకు మాత్రమే 500 బోనస్ ఇస్తామని చెప్పి నమ్మకద్రోహానికి పాల్పడి రైతుల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు బుద్ధి చెప్పాలన్నారు.మొగిలిపేట మాజీ సర్పంచ్ వనతడుపుల నాగరాజు మాట్లాడుతూ రైతులు సంఘటితమై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకు రైతులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎలాల జీవన్ రెడ్డి గోలకొండ బాపూజీ దూలూరి ప్రభాకర్ రెడ్డి మిట్టపల్లి రమేష్ రెడ్డి వంగ మైపాల్ దండ వేణి రమేష్ ఎలాల రవీందర్ రెడ్డి లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి గడ్డి రవిరేఖ దంపతుల కృషి




**వేలేరు ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామానికి చెందిన ప్రముఖపారిశ్రామిక వేత్త గడ్డి రవిరేఖా దంపతుల కృషి అభినందనీయమని బాలవికాస వాటర్ప్లాంట్ అధ్యక్షుడు కొయ్యడ భిక్షపతి అన్నారు, మంగళవారం సోడశపల్లిలోని వాటర్ ప్లాంట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేషంలో వారు మాట్లాడుతూ.... సోడశపల్లి గ్రామ ముద్దుబిడ్డ ప్రముఖ పారిశ్రామిక వేత్త గడ్డి రవిరేఖా దంపతులు గ్రామంలోని ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యార్థుల సౌకర్యార్థం 5,500 రూపాయల విలువైన బేంచీలను ఇవ్వడమేకాకుండా ప్రతిసంవత్సరం నోటు బుక్కులు, పెన్నులు, స్కూల్ బ్యాగులేకాకుండా గ్రామసంరక్షణార్థం సిసి కెమెరాల ఏర్పాటుకోసం 30,000 రూపాయలు గ్రామంలో మరణించిన వారికి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమని కొనియాడుతూ.... వీరు రాబోయే రోజులల్లో ఆయురారోగ్యాలతో ఉండి గ్రామఅభివృద్ధికోసం కృషిచేయాలని కోరారు కార్యక్రమంలో అధ్యక్షుడు కొయ్యడ భిక్షపతి, కార్యదర్శి బుట్టి సురేష్, కోశాధికారి కొయ్యడ సురేష్, ప్రతిష్టాపనకమిటీ సభ్యుడు కొయ్యడ శ్రీనివాస్, నేరెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడిగిన ముత్యంలా బయటికి రావడమే కాకుండా రానున్న రోజుల్లో నిజం, ధర్మం గెలిచి కవితక్క విజయం సాధిస్తుంది

### కొద్దిగా ఆలస్యం జరిగినా నిజం, న్యాయమే గెలిచింది

### కేసీఆర్ ను ఎదుర్కోలేకనే వారి కుటుంబ సభ్యుల మీద అక్రమ కేసులు











**జగిత్యాల ఆగస్ట్ 27 (ప్రజామంటలు) :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో బాంబులు కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ....ఏ ఆధారాలు చూపకుండా లిక్కర్ కేసులో 166 రోజులు కవితక్క మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో ఉంచడం జరిగింది.ఇన్ని రోజులు అక్రమ కేసులు పెట్టి ఉంచిన తరువాత భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో నిజం గెలిచి బెయిల్ మంజూరు అవడం జరిగింది.అంతే కాకుండా మంగళవారం కడిగిన ముత్యంల కవితక్క బయటికి రావడమే కాకుండా రానున్న రోజుల్లో కూడా నిజం, న్యాయం గెలిచి ఈ యుద్ధంలో కవితక్క విజయం సాధిస్తుంది. కోర్ట్ ల మీద అవగాహన లేని బండి సంజయ్ సుప్రీం కోర్ట్ తీర్పును తప్పు పట్టడం సిగ్గు చెటు,అంతేకాకుండా బీజేపీ ప్రభుత్వం కేసీఆర్ ని ఎదురుకునే దమ్ము లేక వారి కుటుంబ సభ్యుల మీద ఇలా అక్రమ కేసులు పెట్టడం సబబు కాదు. మంగళవారం ఈడీ పై కూడా సుప్రీం కోర్ట్ చివాట్లు పెట్టింది ఎందుకు ఈ కేసులో విచారణ పూర్తి అయినా కూడా ఎందుకు ఆలస్యం చేసారు,ఈ దశలో కవితను జ్యూడిషియాల్ కస్టడీలో ఉంచడం కరెక్ట్ కాదు,493 మందిని కూడా విచారించగ ఇలా ఆలస్యం చేయడం కూడా కరెక్ట్ కాదని సుప్రీం కోర్ట్ ఈడీ పై విచారం చేసారు. అంతే కాకుండా అప్రూవర్ మారాలి అని ఒత్తిడి చేసిన కూడా దేనికి భయపడకుండా ముందుకు నడిచి ఈరోజు సుప్రీం కోర్ట్ లో కవితకు బెయిల్ సాధించి విజయం సాధించింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, ఉపాధ్యక్షుడు వొళ్లెం మల్లేశం,కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, సమిండ్ల వాణి శ్రీనివాస్,అవారి శివకేసరి బాబు, మాజీ జెడ్పీటీసీ కొండపలకుల రాంమోహన్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీన్ బాయ్, నక్క గంగాధర్, కిషోర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆసిఫ్ మైనారిటీ నాయకులు ఏతేమద్, రిజ్వన్, మరియు దయాల మల్లారెడ్డి, జగిత్యాల అర్బన్ సమన్వయ సమితి నుండి తుమ్మ గంగాధర్, యువత నుండి సన్నిహిత్ రావు, ప్రణయ్, ప్రతాప్, భగవాన్, భరత్, హరీష్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని వైసీపీ ఇంకా జీర్ణించుకోలేకపోతోంది: పురందేశ్వరి



**అమరావతి,ఆగస్టు 27 (ప్రజా మంటలు) :** ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి నివాసంలో నేడు బీజేపీ నేతల కీలక సమావేశం జరిగింది. రాష్ట్రంలో బీజేపీని ఎలా బలోపేతం చేయాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ, ఇటీవలి ఎన్నికల్లో ఓటమిని వైసీపీ ఇంకా జీర్ణించుకోలేకపోతోందని అన్నారు. వైసీపీ అరాచక పాలన వల్లే కూటమికి ఓట్లు వేశారని తెలిపారు. ఇక, అధినాయకత్వం పిలుపు ఇచ్చిన మేరకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్లేలా ముఖ్యమంత్రితో చర్చించామని పురందేశ్వరి వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏపీ మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ... వైసీపీ అరాచకాలను ప్రజలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందుకే ఈవీఎం ట్యాంపరింగ్ అంటున్నారని, ఈవీఎం ట్యాంపరింగ్ కు అవకాశమే లేదని సత్యకుమార్ స్పష్టం చేశారు.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరిన ఏలూరు మేయర్ నూర్జహాన్

- వైసీపీకి మరో ఎదురుదెబ్బ
- వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన నూర్జహాన్, ఆమె భర్త పెదబాబు
- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నారా లోకేశ్





**అమరావతి,ఆగస్టు 27 (ప్రజా మంటలు) :** వైసీపీకి ఎదురుదెబ్బల పర్వం కొనసాగుతోంది. తాజాగా ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. ఇవాళ ఆమె తన భర్త పెదబాబుతో కలిసి మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నారా లోకేశ్ నూర్జహాన్, పెదబాబు దంపతులకు పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటే మరికొందరు వైసీపీ నేతలు కూడా టీడీపీలోకి వచ్చారు. ఉండవల్లిలోని నారా లోకేశ్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ కూడా పాల్గొన్నారు. కాగా, చాలామంది కార్పొరేటర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని రాధాకృష్ణ వెల్లడించారు. ఏలూరు అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారికి టీడీపీ స్నేహహస్తం అందిస్తుందని అన్నారు. మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ... వైసీపీ తన ఓటమి నుంచి ఇంకా గుణపాఠాలు నేర్చుకోలేదని, టీడీపీ కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలుపుకుంటుందని లోకేశ్ స్పష్టం చేశారు.

# కర్నూలులోనూ హైడ్రా తరహా చర్యలు

- భూ కబ్జాదారుల భరతం పట్టాల్సిందే
- దేవాలయ భూములను కూడా వదలని రియల్టర్లు
- చంద్రబాబు రంగంలోకి దిగి చర్యలు తీసుకోవాలి
- ప్రజలు రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదు చేయాలి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వెల్లడి



**కర్నూలు,ఆగస్టు 27 (ప్రజా మంటలు) :** హైదరాబాద్ తరహాలో కర్నూలులో కూడా హైడ్రా అవసరమని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆక్రమణలు తొలగించాలంటే కఠినంగా ఉండాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అమెరికాలో ఉన్న వారు కూడా కర్నూలు శివారులోని విలువైన భూములను కబ్జా చేశారన్నారు. కర్నూలు డెవలప్మెంట్ అథారిటీలో భారీ అక్రమాలు జరిగాయని తెలిపారు. కబ్జాకు గురైన భూముల్లో ఇళ్లు కట్టుకున్న బాధితులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ఫారెస్టు, ఇరిగేషన్ అధికారులతో కుమ్మక్కై రియల్ ఎస్టేట్ మోసగాళ్లు రికార్డులు తారుమారు చేసి వేల కోట్లు సంపాదించారని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... చివరికు దేవుని మాన్యం భూములు, వక్స్ బోర్డు భూములను కూడా కబ్జా చేశారన్నారు. వైసీపీ కీలక నేత సజ్జల రామకృష్ణా రెడ్డి శిష్యుడు బత్తుల మరికొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూ కబ్జాలపై విచారణ మొదలైందన్నారు. కర్నూలు జగన్నాథ గట్టుపై 79 ఎకరాలు కొట్టేసిన పొలాలను నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించారని తెలిపారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి జరిగే రెవిన్యూ సదస్సుల్లో బాధితులు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. తవ్వేకొద్ది వైసీపీ భూ కబ్జా నిర్వాకాలు బయటికొస్తున్నాయన్నారు. దీపారాధన జరగాలని మన పూర్వీకులు దేవాలయాలకు భూములు ఇచ్చారని.. వాటిని కూడా రియల్ మోసగాళ్లు రికార్డులు తారుమారు చేసి కొట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లూరులోని ఈశ్వర ఆంజనేయ స్వామి ఆలయం భూములు కబ్జా చేసి వెంచర్ల కోసం రోడ్లు వేశారన్నారు. పసుపుల శివారులోని గంగమ్మ గుడి భూములను సైతం కొట్టేశారని మండిపడ్డారు. వెంకటేశ్వర స్వామికి ఏడు కొండలు ఎందుకు రెండు చాలని వైఎస్ రాజశేఖరరెడ్డి జీవోలు ఇచ్చారని.... దాన్ని తాను తీవ్రంగా ఖండించానన్నారు. దేవుని జోలికి వెళ్లి వైఎస్ రాజశేఖరరెడ్డి దుర్మరణం పాలయ్యారని తెలిపారు. వైఎస్సార్ తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఏ దేవుడు క్షమించడం లేదన్నారు. భూ బకాసురులను వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జోహరాపురంలో వీరభద్ర స్వామి ఆలయానికి భక్తులు ఇచ్చిన 20 ఎకరాలను కబ్జా చేశారని... ఇందులో ప్రైవేటు డాక్టర్లు కూడా ఉన్నారన్నారు. కబ్జాకు గురైన భూములు తిరిగి దేవాలయాలకు చెందే వరకూ పోరాటం చేస్తానన్నారు. జోహరాపురంలో విలువైన భూములను కమ్యూనిస్టు పార్టీలు జెండాలు పాతారని తెలిపారు. హంద్రీనది బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టారన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా పని తీరు బాగుందని.. రాయలసీమ నాయకులు కూడా హైదరాబాద్‌లో చెరువులు కబ్జా చేశారని తెలిపారు. కర్నూలులోని హంద్రీనదిలో అక్రమ నిర్మాణాలు పడగొట్టాలన్నారు. కర్నూలులో కబ్జాల కాలేజ్ నడుస్తోంది.. కాలేజ్ ఛైర్మన్ వైయస్ జగన్. ప్రిన్సిపాల్ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిలాంటి వారని అంటూ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తన అనుచరులకు జేసీ స్వీట్ వార్నింగ్..

# వదిలిపెట్టను..!



**తాడిపత్రి (ప్రజా మంటలు) :** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి.. తన అనుచరులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు..ఈ రోజు మీడియాతో మాట్లాడు తూ..నియోజకవర్గంలో అక్రమం గా ఇసుక రవాణాపై స్పందించిన ఆయన.. నియోజకవర్గంలో 25 మంది ఇసుక రవాణా చేస్తున్నారు.. వారు వెంటనే పద్ధతి మార్చుకోవాలి.. ఇసుక తరలింపు నిలిపివేయాలని స్పష్టం చేశారు. గతంలో ఇసుక అక్రమరవాణా అరికట్టేందుకు ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని గుర్తుచేసుకున్న ఆయన.. నా కోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డారు. ఇసుక అక్రమ రవాణా చేసి నాకు దూరం కావద్దు అంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు..మరోవైపు. ఇసుక అవసరమైతే మున్సిపాలిటీ ద్వారా రవాణా చేస్తాం అన్నారు జేసీ.. అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ఓనర్లను వదిలిపెట్టను అని వార్నింగ్ ఇచ్చారు.. అక్రమ ఇసుక రవాణాదారులకు ఇదే జేసీ ప్రభాకర్ రెడ్డి చివరి హెచ్చరిక అని పేర్కొన్నారు.. తాడిపత్రిలో ఇసుక తోలేది 25 మందే.. మీ అందరూ నాకు ఆప్తులు, నాకు ప్రాణాలు ఇచ్చేవారు. కానీ, ఇసుకతో నాకు దూరం కావద్దు అని సూచించారు. నేను కూడా గత ప్రభుత్వ హయాంలో ఎంతో పోగుట్టుకున్నాను.. అలా అని నేను వెళ్లి ఇసుక తోడుకోవడం లేదు కదా? అని ప్రశ్నించారు. అవసరం అయితే మున్సిపాలిటీ ద్వారా ఇసుక రవాణా చేద్దాం.. దాంతో.. మున్సిపాల్టీని మరింత అభివృద్ధి చేద్దామని స్పష్టం చేశారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com